
తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ | బుధవారం 09 ఏప్రిల్ 2025 | పేజీలు-18

## ఘనంగా విజిలెన్స్ అడిషనల్ ఎస్పీ పదవి విరమణ వేడుకలు



మధుసూదన్ రావు సేవలు నేటి సమాజానికి ఆదర్శనీయం కాంగ్రెస్ సీనియర్ నాయకుడు డాక్టర్ సంపత్ కుమార్

# రేవంత్, కేటీఆర్ జాన్ జబ్బలు

- హైదరాబాద్‌లో త్వరలో జరగబోయే మీటింగ్‌ను ఇద్దరూ కలిసే ప్లాన్ చేస్తున్నరు.
- ఇద్దరూ కలిసే రాష్ట్రాన్ని దోచుకుంటున్నారు
- కేటీఆర్ జైలుకు వెళ్లకుండా కాపాడుతున్నదే రేవంతే
- చెన్నై డీలిమిటేషన్ మీటింగ్ కు ఇద్దరూ కలిసే వెళ్లారు



హైదరాబాద్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లపై మరోసారి మండిపడ్డారు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, ఎంపీ బండి సంజయ్.' రేవంత్ రెడ్డి, కేటీఆర్ జాన్ జబ్బలు. ఇద్దరూ కలిసే రాష్ట్రాన్ని దోచుకుంటున్నారు. కేటీఆర్ జైలుకు వెళ్లకుండా కాపాడుతున్నదే రేవంతే. చెన్నై డీలిమిటేషన్ మీటింగ్ కు ఇద్దరూ కలిసే వెళ్లారు. హైదరాబాద్‌లో త్వరలో జరగబోయే మీటింగ్‌ను - మిగతా3లో



# బీజేపీ బాస్‌గా డీకే అరుణ?

- బీజేపీ జాతీయ నాయకత్వం డీకే అరుణ పేరును చాలా సీరియస్
- డీకే అరుణ రాష్ట్ర అధ్యక్ష రేసులో ముందున్నట్టు బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో గుసగుసలు వినిపిస్తున్నాయి.
- డీకే అరుణ పేరును తెరపైకి తీసుకుని రావడం ద్వారా ఒక మహిళా నేతకు రాష్ట్ర బాధ్యతలు అప్పగించినట్టు ఉంటుందని జాతీయ నాయకత్వం వద్ద చర్చ ఉందట
- కాంగ్రెస్ హోల్డ్ లో ఉన్న రెడ్డి సామాజిక వర్గాన్ని సైతం దగ్గర చేసుకునేందుకు డీకే అరుణకు అధ్యక్ష బాధ్యతలు అప్పగించే ఆలోచనలను పరిశీలిస్తున్నారట.

హైదరాబాద్

బీజేపీ రాష్ట్ర అధ్యక్ష రేసులో ఇప్పటి వరకు చాలా పేర్లు వినిపించాయి. అందులో ప్రధానంగా ఈటల రాజేందర్, బండి సంజయ్, ధర్మపురి అరవింద్, రాం చరందర్ రావు, మురళీధర్ రావు, రఘునంధన్ రావు పేర్లు ఉన్నాయి. కొంతకాలంగా మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ పేరు కూడా వినిపిస్తుంది. అయితే బీజేపీ జాతీయ నాయకత్వం డీకే అరుణ పేరును చాలా సీరియస్ గా పరిశీలిస్తుందంట.దేశాన్ని యూనిట్ గా తీసుకుంటే వాటిలో కొన్ని రాష్ట్రాలకు మహిళా అధ్యక్షురాళ్లను సైతం పెట్టాలన్నది బీజేపీ జాతీయ నాయకత్వం ఆలోచనలో ఉందట. దానికి రాష్ట్రంలో ఉన్న ఈక్వేషన్స్ కూడా తోడు కావడంతో డీకే అరుణ రాష్ట్ర అధ్యక్ష రేసులో ముందున్నట్టు బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో గుసగుసలు వినిపిస్తున్నాయి. తెలంగాణ బీజేపీలో రాష్ట్ర అధ్యక్ష పదవి కోసం పోటీ పడుతున్న నేతలతో పాటు పార్టీ శ్రేణులు కూడా వివిధ గ్రూపులుగా విడిపోయారంట. తమకే అధ్యక్ష పదవి ఇవ్వాలని నాయకులు అంటుండగా.. తమ నాయకుడు అయితేనే పార్టీని సమర్ధవంతంగా నడపగలడని పార్టీ శ్రేణులు వాదించుకుంటున్నారంట . డీకే అరుణ పేరును తెరపైకి తీసుకుని రావడం ద్వారా ఒక మహిళా నేతకు రాష్ట్ర బాధ్యతలు అప్పగించినట్టు ఉంటుందని జాతీయ నాయకత్వం వద్ద చర్చ ఉందట.దీనికి తోడు డీకే అరుణకు ఇప్పటికే బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలిగా అధిష్టానం దృష్టిలో మంచి మార్కులు కొట్టేయడంతో ఆమె పేరు బలంగా వినిపిస్తుందంట. డీకే అరుణకు రాష్ట్ర బాధ్యతలు అప్పగిస్తే మిగతా నేతలు ఎవరూ వ్యతిరేకించరన్న చర్చ సైతం రాష్ట్ర కార్యాలయంలో సాగుతోందంట. డీకే అరుణకు రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు అప్పగించే అంశంలో పార్టీ అంతర్గత అంశాలతో పాటు రాష్ట్ర రాజకీయాలు కూడా ఆమెకు కలిసి వస్తున్నాయట. సీఎం రేవంత్ రెడ్డి సొంత జిల్లా కావడం, అక్కడ నుంచి కాంగ్రెస్ కు చెక్ పెట్టి మహబూబ్ నగర్ పార్లమెంట్ నుంచి ఎంపీగా గెలవడం డీకే అరుణకు కలిసి వస్తుందట. కాంగ్రెస్ హోల్డ్ లో - మిగతా3లో



### జీరో శాతానికి పడిపోయిన

## జీఎస్టీ వృద్ధిరేటు

- దేశీయ వృద్ధిరేటుతో పోలిస్తే రాష్ట్రం చాలా వెనుకబడి ఉంది
- దేశ వ్యాప్తంగా సగటు జీఎస్టీ వృద్ధిరేటు 10 శాతం ఉంది

హైదరాబాద్

జీఎస్టీ వృద్ధిరేటు జీరో శాతానికి పడిపోవడంపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 2025 మార్చి నెల అధికారిక గణాంకాలను పరిశీలిస్తే భట్టి విక్రమార్క వాదనలు పూర్తిగా అవాస్తవమని తేలిపోయింది. మా సలహాలు, హెచ్చరికలను ప్రభుత్వం పట్టించుకోలేదు. ఇంత తక్కువ జీఎస్టీ వృద్ధి ఇప్పటి వరకు ఎప్పుడూ నమోదు కాలేదు అని హరీశ్‌రావు తెలిపారు. దేశీయ వృద్ధిరేటుతో పోలిస్తే రాష్ట్రం చాలా వెనుకబడి ఉంది. దేశ వ్యాప్తంగా సగటు జీఎస్టీ వృద్ధిరేటు 10 శాతం ఉంది. 2024-25లో రాష్ట్రం కేవలం 5.1 శాతం వృద్ధి - మిగతా3లో

## ‘రేవంత్, కేటీఆర్ జాన్ జబ్బలు’

-మొదటిపేజీ తరువాయి

ఇద్దరూ కలిసే ప్లాన్ చేస్తున్నరు. ఆ ఇద్దరూ కలిసే వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుకు వ్యతిరేకంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ ఎంపీలతో ఓటేయించారు. హైదరాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఇద్దరూ కలిసే మజ్లిస్ ను గెలిపించేందుకు సిద్దమయ్యారు. గ్రాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ రేవంత్ ను కాపాడేందుకే కేటీఆర్ బీఆర్ఎస్ ను బరిలో దించలేదు. తెలంగాణ ప్రజలు గుణపాఠం చెప్పినా కేటీఆర్ బుద్ధి మారలేదు ఇద్దరూ ఏకమై బీజేపీని దెబ్బతీసేందుకు మళ్లీ కుట్రలు చేస్తున్నరు. హెచ్ సీయూ భూములపై దమ్ముంటే సీబీఐ విచారణకు సిద్ధమా?, రేవంత్ రెడ్డిని కాపాడేందుకు కేంద్రంలో ఉన్నది కేసీఆర్, రేవంత్ సర్కార్ కాదు. భూదందా, అవినీతిపరులపై ఉక్కుపాదం మోపే మోదీ సర్కార్ కొనసాగుతోంది. సీబీఐ విచారణకు సిద్దమైతే హెచ్‌సీయూ భూ కుట్రదారుల భాగోతాన్ని బట్టబయలు చేస్తాం’ అని ధ్వజమెత్తారు బండి సంజయ్.

## జీరో శాతానికి పడిపోయిన జీఎస్టీ వృద్ధిరేటు

-మొదటిపేజీ తరువాయి

సాధించినట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. జీఎస్టీ వృద్ధి 12.3 శాతమన్న అసెంబ్లీలో భట్టి విక్రమార్క వ్యాఖ్యలు అవాస్తవమని తేలాయి. ఆర్థిక మంత్రి సభను మాత్రమే కాదు.. రాష్ట్ర పౌరులను మోసం చేశారు. కొవిడ్ వేళ తప్ప ఇంత తక్కువ జీఎస్టీ వృద్ధి ఎన్నడూ నమోదు కాలేదు. ఇది రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యం.. నిర్లక్ష్యానికి నిదర్శనం. రాష్ట్ర వృద్ధి రేటు తగ్గడానికి ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలే కారణం. సంక్షేమ పథకాల అమలులో ప్రభుత్వం విఫలమైంది. గ్రామీణ ప్రాంతాల్లో ఖర్చు సామర్థ్యం తగ్గిపోయింది. హైడ్రా, మూసీ ప్రక్షాళన వంటి తప్పుడు విధానాలతో పెట్టుబడులు రావడం లేదు. ప్రజల చేతిలో డబ్బు లేకపోతే వినియోగం ఎలా పెరుగుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. అంకెల గారడీతో కాకుండా వాస్తవాల ఆధారంగా పాలన అందించాలని హరీశ్‌రావు సూచించారు.

## ఏఐ అంటే అనుముల ఇంటెలిజెన్స్.. కేటీఆర్ తీవ్ర విమర్శలు

**హైదరాబాద్ :** ఏఐ అంటే అనుముల ఇంటెలిజెన్స్ అని మేము అనొచ్చు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు. ఏఐ వీడియోల పేరుతో తప్పించుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తోందన్నారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో చిట్‌చాట్ చేశారు. రాష్ట్రంలో నెగెటివ్ పాలసీలు, నెగెటివ్ పాలిటిక్స్ నడుస్తున్నాయి. మాజీ సర్పంచ్ నుంచి మాజీ సీఎం వరకు కేసులెలా పెట్టాలని చూస్తున్నారు. ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టాలనే ఉద్దేశంలో మేం లేము. హెచ్‌సీయూ విద్యార్థులపై కేసుల ఉపసంహరణ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం. కేసుల ఉపసంహరణ సరిపోదు.. జంతువధ కారకులపై కేసులు పెట్టాలి. సోషల్ మీడియాలో మాపై ఎదురుదాడి చేయిస్తున్నారు. భారీగా ఖర్చు చేసి టూల్ కిట్ సాయంతో ఎదురుదాడికి పాల్పడుతున్నారు. బీసీ రిజర్వేషన్లు అసాధ్యమనే కాంగ్రెస్ దీక్షకు రాహుల్ గాంధీ వెళ్లలేదు అని కేటీఆర్ గుర్తు చేశారు. రెండు జాతీయ పార్టీల జుట్టు ఢిల్లీ చేతుల్లోనే ఉంటుంది. ఒకరు చెప్పులు మోస్తే.. ఇంకొకరు బ్యాగులను మోస్తున్నారు. 16, 17 నెలలైనా మంత్రివర్గాన్ని విస్తరించుకునే పరిస్థితి లేదు. ఇన్నిసార్లు ఢిల్లీ వెళ్లినా ఒక్క రూపాయి కూడా రాలేదు. మీనాక్షి నటరాజన్ సచివాలయంలో సమీక్షలు చేస్తున్నారు. రేవంత్ విఫల సీఎం కాబట్టే కాంగ్రెస్ హైకమాండ్ జోక్యం చేసుకుంటుంది. నాకు దక్కనిది ఎవరికీ దక్కకూడదని రేవంత్ ఆలోచిస్తున్నారు. కంచ గచ్చిబౌలి భూముల వెనుక వేల కోట్ల బాగోతం ఉంది. కంచ గచ్చిబౌలి భూముల వెనుక బీజేపీ ఎంపీ కూడా ఉన్నారు. వేల కోట్ల రూపాయాల బాగోతం 2,3 రోజుల్లో చెబుతా. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ బీజేపీ ఉమ్మడి ముఖ్యమంత్రి. దేశంలోని పవర్ ఫుల్ సీఎంల్లో రేవంత్ నంబర్ వన్‌గా ఉండాలి అని కేటీఆర్ అన్నారు. గోదావరి, కృష్ణా జలాల్లో విచ్చలవిడి జలదోపిడీ జరుగుతోంది. భూకంపం, భారీ వరద వచ్చినా మేడిగడ్డ చెక్కు చెదరలేదు. కేసీఆర్‌పై కోపంతో నీళ్లు వదిలేశారు.. పంటలు

# మినాక్షి ఎంట్రీతో మారుతున్న సెంట్రల్ వర్శిటీ సీన్




**హైదరాబాద్ :** తెలంగాణలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వ్యవహారం రోజురోజుకి వివాదాస్పద మవుతోంది. కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూములను కాంగ్రెస్ ప్రభుత్వం అమ్మకానికి పెట్టారన్న వార్తలపై రాష్ట్రంలో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. సెంట్రల్ వర్శిటీ విద్యార్థుల నుంచి మొదలుకొని ప్రతిపక్షాలు, పర్యావరణవేత్తలు, సినీ రంగ ప్రముఖుల వరకు అంతా కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు.అంతేకాదు ప్రభుత్వానికి వ్యతిరేకం గా పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తున్నారు. ఈ క్రమంలో విద్యార్థుల ఆందోళనతో పాటు విషయం సుప్రీంకోర్టు వరకు వెళ్లడంతో వ్యవహారం కాస్త సీరియస్ అయ్యింది. దీంతో రేవంత్ సర్కార్ మంత్రుల కమిటీని వేసి దిద్దుబాటు చర్యలు చేపట్టినా అప్పటికే జరగరాని నష్టం జరిగిపోయిందని.. ఈ విషయంలో పరిస్థితి చేయిదాటిపోయిందనే వార్తలు పొలిటి కల్ సర్కిల్స్ లో విన్పించాయట. సున్నితమైన వ్యవహారాన్ని సీఎం రేవంత్ స్మూత్ గా డీల్ చేయలేదంటూ వచ్చిన విమర్శల నేపథ్యంలో హైకమాండ్ దూతగా.. రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ మినాక్షి నటరాజన్ ఎంట్రీ ఇచ్చారనేది పార్టీ ఇన్‌సైడ్ టాక్.తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జీ మినాక్షీ నటరాజన్ భూముల వివాదంపై సీరియస్ గా దృష్టి సారించారట. హైకమాండ్ దూతగా నేరుగా సచివాలయానికి వెళ్లి మంత్రులతో సమీక్ష నిర్వహించారు మినాక్షి. ప్రభుత్వం నియమించిన మంత్రుల కమిటీతో సమావేశమై కంచె గచ్చిబౌలి భూముల వివాదంపై ఆరా తీశారట.భూముల యాజమాన్య హక్కుల నుంచి మొదలు వివాదం వరకు అన్ని విషయాలను మంత్రులను అడిగి తెలుసుకున్నారట. ఇక కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థతో, ఆ తరువాత ప్రజా సంఘాలతో వరుస సమావేశాలు నిర్వహించిన మినాక్షీ నటరాజన్ దీనిపై అధిష్టానానికి నివేదిక ఇచ్చేందుకు సిద్దమయ్యారట.ఇంతవరకు బాగానే ఉన్నా..మినాక్షీ నటరాజన్ వ్యవహారం ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలను ఆందోళనకు గురిచేస్తోందట. గాంధీ భవన్ కు పరిమితం కావాల్సిన మినాక్షి.. ఏకంగా అధికారిక సచివాలయానికి రావడంపై సీఎం రేవంత్ రెడ్డి సహా మంత్రులు విస్మయం వ్యక్తం చేస్తున్నారన్న చర్చ జరుగుతోంది. భూముల వ్యవహారంపై ప్రభుత్వం నియమించిన మంత్రుల కమిటీతో అధికారికంగా ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించాల్సి ఉంటుంది.కానీ కేవలం పార్టీ ఇంచార్జీగా ఉన్న మినాక్షీ నటరాజన్ మంత్రుల కమిటీతో సమీక్ష నిర్వహించడం? అదీ అధికారిక సచివాలయంలో జరగడం ఏంటని అంతా అవాక్కవుతున్నారనే టాక్ వినిపిస్తోంది. ఢిల్లీ పెద్దల ఆదేశాలతోనే మినాక్షీ ఇలా చేశారా.. లేదంటే తనంతకు తానే ఈ నిర్ణయం తీసుకున్నారా అని మంత్రులు ఆరా తీస్తున్నారంట. అసలు సచివాలయంలో మీటింగ్ వెనుక ఏం జరిగింది.. దానికి దారితీసిన పరిస్థితులను తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారంట మంత్రులు.పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జీగా ఉన్న మినాక్షీ నటరాజన్.. సచివాలయానికి వచ్చి మరీ అధికారిక సమీక్ష నిర్వహించారంటే తమ ప్రభుత్వ సమర్థతపై అధిష్టానానికి నమ్మకం లేదా అన్న సందేహాన్ని వ్యక్తం చేస్తున్నారట మంత్రులు. అందులోను భూముల వ్యవహారాన్ని సరైన పద్దతిలో తాము డీల్ చేయలోకపోయామా అన్న డైలమాలోనూ పడ్డారట అమాత్యులు.అయితే మినాక్షీ నటరాజన్..అధికారిక కార్యక్రమాల్లో కలగజేసుకోవడం.. భూముల వ్యవహారానికే పరిమితం అవుతారా.. లేదంటే ఇకపై అన్ని ప్రభుత్వ వ్యవహారాల్లో ఆమె తలదూరుస్తారా అనే అనుమానాలను వ్యక్తం చేస్తున్నారట మంత్రులు. ఇలా పార్టీ ఇంచార్జీ సచివాలయానికి వచ్చి అధికారిక సమీక్ష నిర్వహించడంతో ఇప్పటికే ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు వెళు తున్నాయని ఆందోళన చెందుతున్న ప్రభుత్వ పెద్దలు, మంత్రులు.. ఇలాగే కంటిన్యూ అయితే మాత్రం కష్టమేనన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారంట.మొత్తానికి భూముల వ్యవహారంలో అధిష్టాన దూతగా మినాక్షి నటరాజన్ ఎంట్రీతో రాబోయే రోజుల్లో ఏం జరగబోతుందన్న చర్చ పార్టీ వర్గాల్లోనే ప్రభుత్వంలోనూ చర్చ నడుస్తోంది. పార్టీ వ్యవహారాల ఇంచార్జీ గాంధీ భవన్ కు పరిమితం కాకుండా సెక్రెటరియేట్ వరకు వచ్చారంటే ప్రభుత్వ సమర్థతపై నమ్మకంలేకనా? లేదంటే తమ పాలనపై ఢిల్లీ పెద్దలకు అనుమానమా అనే ఆందోళన మంత్రుల్లో కనిపిస్తోందంట.. మరి ఈ విషయం ఎటు నుంచి ఎటు వెళ్తుందో చూడాలి..

రాహూల్ ఆరా

మరోవైపు ప్రతిపక్ష బీఆర్ఎస్ నేతలు కూడా కంచ గచ్చిబౌలి భూముల రచ్చను రాహుల్ గాంధీకి చేరవేశారు. ఎక్స్ వేదికగా కేటీఆర్ ట్వీట్ చేయగా.. హరీశ్‌రావు నేరుగా రాహుల్‌గాంధీకి లేఖ రాశారు. ఈ పరిణామాలతో కంచ గచ్చిబౌలి భూవివాదం ఢిల్లీ ఏఐసీసీ భవనాన్ని టచ్ చేసింది.అసలు తెలంగాణలో ఏం జరుగుతుందో తెలుసుకునేందుకు నేరుగా రాహుల్ గాంధీ రంగంలోకి దిగారట. హెచ్‌సీయూతో రాహుల్‌కు ప్రత్యేక అనుబంధం ఉండటంతో పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మినాక్షి నటరాజన్‌కు ఫోన్ చేసి విషయంపై ఆరా తీశారట. రాహుల్ గాంధీ ఆదేశాలతో మినాక్షి వెంటనే హైదరాబాద్‌కు వచ్చి మంత్రుల దగ్గర ఆ వివరాలు సేకరించారు.తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ మినాక్షి నటరాజన్ వాస్తవానికి ఏప్రిల్ 16న హైదరాబాద్ వచ్చేందుకు షెడ్యూల్ ప్రిపేర్ చేసుకున్నారు. కానీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆదేశాలతో ఆగమేఘాల మీద మినాక్షి శుక్రవారం రాత్రే మధ్యప్రదేశ్ నుంచి రైల్లో బయలుదేరి హైదరాబాద్ వచ్చారు. శనివారం మినాక్షి నటరాజన్ మౌనవ్రతం ఉన్నా.. తెలంగాణ సచివాలయంలో మంత్రులతో సమావేశమయ్యారు. హెచ్‌సీయూ భూముల విషయంలో ఏం జరుగుతోంది. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలేంటి? హెచ్‌సీయూ విద్యార్థుల వాదన ఏంటి? ఇలా అన్ని వివరాలను సేకరించారు మినాక్షి నజరాజన్.

# జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ పాదయాత్రకు మంచి స్పందన

- వారం పాటు యాత్ర కొనసాగుతుంది
- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జెన్నె నాగప్ప

తాండూర్ ఏప్రిల్ 8 ప్రజా జ్యోతి:-




దేశ స్వతంత్రంలో కీలక భూమి పోషించిన మహనీయుల ఆత్మ గౌరవం కోసం జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని తాండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జెన్నె నాగప్ప పేర్కొన్నారు. తాండూర్ మండల అధ్యక్షుడు జెన్నె నాగప్ప నేతృత్వంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ వైస్ చైర్మన్ రవీందర్ గౌడ్,తాండూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డిలు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం రోజు జై బాపు,జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని తాండూర్ మండలంలోని చెన్గెస్పూర్, ఎల్మకన్య ,చెంగోల్, చింతామణిపట్నం, పార్వతా పూర్ గ్రామాలల్లో పాదయాత్ర ద్వారా నినాదాలు చేస్తూ మహాత్మా గాంధీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాల లు వేసి నివాళులు అర్పించామని చెప్పారు. ఇట్టి యాత్ర మరో వారం రోజులు పాటు కొనసాగుతుందని వెల్లడించారు. ఈ తాండూర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుపాకుల అనిల్ కుమార్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వడ్డే శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఉదయ్ భాస్కర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్, రాంచంద్ర రెడ్డి,గౌడి రాము, పండరి, జగదీశ్, చరన్, ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు .

# ఘనంగా విజిలెన్స్ అడిషనల్ ఎస్పీ పదవి విరమణ వేడుకలు

- మధుసూదన్ రావు సేవలు నేటి సమాజానికి ఆదర్శనీయం
- కాంగ్రెస్ సీనియర్ నాయకుడు డాక్టర్ సంపత్ కుమార్

తాండూర్ ఏప్రిల్ 8 ప్రజా జ్యోతి:-




ఒక ఉన్నత స్థాయి అధికారిగా ప్రభుత్వ ఉద్యోగిగా విధులు నిర్వహించి నేడు పదవి విరమణ పొందడం బాధాకరమని శ్రీ బాలాజీ నర్సింగ్ హోమ్ నిర్వాహకుడు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు డాక్టర్ సంపత్ కుమార్ గుర్తు చేశారు. ఈ సందర్భంగా మంగళవారం రోజు తాండూర్ పట్టణంలోని శ్రీ కన్వెన్షన్ హాల్లో మధుసూదన్ రావు, కుటుంబ సభ్యుల సమక్షంలో జరిగిన పదవి విరమణ ఆత్మీయ అభినందన సత్కారం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం పదవి విరమణ పొందిన మధుసూదన్ రావు దంపతులిద్దరిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ సంపత్ కుమార్ మాట్లాడుతూ ఎన్ని సంవత్సరాలు ప్రభుత్వ ఉద్యోగిగా విధులు నిర్వహించి నప్పటికీ పదవి విరమణ పొందడం సాధారణమైన విషయం అయిన ప్పటికీ ఎన్నో ఏండ్లుగా ప్రభుత్వ ఉద్యోగిగా సేవలందించి నేడు ఒక మంచి ఉద్యోగిగా పదవి విరమణ పొందడం సంతోషక రమన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కరణం పురుషోత్తం రావ్ తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణం కమనీయం సీతారామచంద్రస్వామి కళ్యాణోత్సవం

నంగునూరు (ప్రజాజ్యోతి)



సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం రాంపూర్ గ్రామంలో సీతారామచంద్రస్వామి కళ్యాణోత్సవం మంగళవారం వైభవోపేతంగా నిర్వహించారు. ప్రతి ఏటా శ్రీరామనవమి తర్వాత వచ్చే ఏకాదశి రోజు నుంచి అరు శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయ వార్షికోత్సవాలను నిర్వహిస్తారు. భద్రాచలంలో శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణం అనంతరం అక్కడినుండి వచ్చిన తలంబ్రాలతో ఏకాదశి రోజున శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణోత్సవాన్ని నిర్వహించి వార్షికోత్సవాలను ప్రారంభిస్తారు. వార్షికోత్సవాల్లో భాగంగా మొదటి రోజు అయిన ఏకాదశి రోజు సీతారామచంద్రస్వామి కళ్యాణం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. దీనిలో భాగంగానే మంగళవారం శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణోత్సవం కన్నుల పండువగా జరిగింది. మంగళవారం ఉదయం విశ్వక్సేనుడిఆరాధనతో వార్షికోత్సవాలు ప్రారంభమయ్యాయి. అనంతరం పుణ్యాహవాచనం, రక్షాబంధనం కార్యక్రమాలు నిర్వహించారు. పుట్ట బంగారం తెచ్చి, అంకురారోహణం కార్యక్రమాలు నిర్వహించారు. అగ్ని ప్రతిష్ట, ధ్వజారోహణం కార్యక్రమం అనంతరం శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణం వేదోక్తంగా నిర్వహించారు. అంతకుముందు భద్రాచలం నుంచి తీసుకువచ్చిన తలంబ్రాలను, ఉత్సవ విగ్రహాలను గ్రామంలో ఊరేగించి ఆలయంలోని కళ్యాణ మంటపానికి తీసుకువచ్చారు. అనంతరం శ్రీ సీతారామ చంద్రుల కళ్యాణాన్ని వేద పండితులు నిర్వహించారు. ఈ కళ్యాణాన్ని తిలకించేందుకు మండలంలోని వివిధ గ్రామాలతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. సందర్భంగా మహిళలు శ్రీసీతా రామ చంద్రుల కు ఒడి బియ్యం సమర్పించారు. కళ్యాణం అనంతరం నిత్య హవనం,బలిహరణం నిర్వహించి భక్తులకు అన్నప్రసాద వితరణ గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు

## ఘనంగా రంగనాయక స్వామి రథోత్సవం

జగదేవపూర్: ఏప్రిల్ 08 (ప్రజాజ్యోతి)



శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రమైన జగదేవపూర్లో శ్రీ రంగనాయకుల స్వామి ఆలయంలో మూడు రోజులపాటు ఉత్సవాలు నిర్వహించారు. ఉత్సాహల్లో భాగంగా మంగళవారం స్వామివారి రథోత్సవం పట్టణంలో పురవీధులను గుండపట్టణంలో ఊరేగించారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని మంగళహారతులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి ఆశీస్సులు భక్తులు తీసుకున్నారు. రథోత్సవాన్ని ముందుకు లాగడానికి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. మధ్యాహ్నం ఆలయం వద్ద దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు రవి, నరసింహులు, శ్రీహరి, మహేష్, స్వామి, ఆర్యవైశ్య మండల కమిటీ సభ్యులు, భక్తులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## ధాన్యం అమ్మండి..మద్దతు ధర పొందండి

- ఏఎంసి చైర్మన్ నరేందర్ రెడ్డి, పీఏసిఎస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి



జగదేవపూర్: ఏప్రిల్ 08(ప్రజాజ్యోతి)

ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు పండించిన ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని ఏఎంసీ చైర్మన్ నరేందర్ రెడ్డి, పీఏసిఎస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పీఏసిఎస్ ఆధ్వర్యంలో వట్టిపల్లి, మాందాపూర్, జగదేవపూర్ గ్రామాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దని సూచించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని కోరారు. రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకొని తాలు లేకుండా కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వాహకులు చూసుకోవాలని అన్నారు. రైతు సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి పని చేస్తుందని చెప్పారు. కార్యక్రమంలో కొండపోచమ్మ మాజీ చైర్మన్ మల్లేశం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు రజిత రాజిరెడ్డి, బిక్షపతి, లక్ష్మీ శ్రీనివాస్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, నాయకులు నాగరాజు, భాస్కర్, శ్రీనివాస్ రెడ్డి, మల్లేశం,మహేష్ రామ్, సుధాకర్, రమేష్, సీఈఓ రాములు తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- కాంగ్రెస్ యూత్ నాయకులు ఉప్పల ప్రవీణ్ కుమార్

జగదేవపూర్: ఏప్రిల్ 08 (ప్రజాజ్యోతి)



గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగ యువకులు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసు కోవాలని కాంగ్రెస్ యూత్ నాయకులు ఉప్పల ప్రవీణ్ కుమార్ గుప్తా అన్నారు. మంగళవారం జగదేవపూర్లో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు స్వయం ఉపాధి కల్పించ దానికి రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ఈ పథకం ద్వారా నిరుద్యోగ యువకులకు రాయితీతో కూడిన రుణాలను అందించడం జరుగుతుందన్నారు. రూ. 50,000 వేల నుండి నాలుగు లక్షల వరకు రుణాలు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుం దని పేర్కొన్నారు. చదువుకున్న యువత ఖాళీగా ఉండకుండా స్వయం ఉపాధి పొందాలనే ఉద్దేశంతో సీఎం రేవంత్ రెడ్డి ఈ పథకానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. గ్రామాల్లో అన్ని వర్గాల ప్రజలు ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ నెల 14 వరకు దరఖాస్తులకు అవకాశం ఉందని యువత మీసేవ కేంద్రాల్లో, కంప్యూటర్ కేంద్రాలలో దరఖాస్తులు చేసుకోవాలని చెప్పారు.ఈ అవకాశాన్ని యువకులు, మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# పేదల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం ఏఎంసి చైర్మన్ నరేందర్ రెడ్డి



**- బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిక**

**జగదేవపూర్: ఏప్రిల్ 08 (ప్రజాజ్యోతి)**

పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఏఎంసి చైర్మన్ నరేందర్ రెడ్డి పేర్కొన్నారు .జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం కొండాపూర్, గొల్లపల్లి, బీజీ వెంకటాపూర్ గ్రామాల్లో కార్యక్రమం నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటాలతో గ్రామాల్లో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహిస్తూ ప్రజలకు రాజ్యాంగంపై ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు సంక్షేమానికి కట్టుబడి పని చేస్తుందన్నారు. భారత రాజ్యాంగ పరిరక్షణ కోసమే ఈ కార్యక్రమం చేపడుతున్నామని తెలిపారు. గాంధీ, అంబేద్కర్ నింపిన స్ఫూర్తిని తీసుకొని రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం రిజర్వేషన్లు ఎత్తివేయాలని కుట్ర చేస్తుందని ఆరోపించారు. అన్ని వర్గాలు ఐకమత్యంగా ఉండాలని రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నిరుపేదలకు గూడు కల్పించాలని ఉద్దేశంతో ఇందిరమ్మ ఇళ్ల పథకానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. నిరుద్యోగ యువత కోసం రాజీవ్ యువ వికాస పథకాన్ని తీసుకొచ్చారని గ్రామంలో యువత దరఖాస్తు చేసుకోవాలన్నారు. దౌలాపూర్ గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ భాస్కర్ బిఆర్ఎస్ కు చెందిన పది మంది కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, కొండపోచమ్మ మాజీ చైర్మన్ మల్లేశం, మాజీ ప్రజా ప్రతినిధులు మహేష్ యాదవ్, మహేందర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, మంజుల రమేష్, నాయకులు వెంకటస్వామి, నరేష్, రాజు, మునీర్ ,నరసింహారెడ్డి, వెంకటేశం, సుధాకర్, ఐలయ్య, బాలు, తదితరులు పాల్గొన్నారు.

# గురుకులాల్లో శృతిమించుతున్న టీచర్ల ఆగడాలు





**- నాగనూలు కాస్తూర్బా పాఠశాలలో టీచర్ వేధింపులు**
**- ఆత్మ హత్యకు పాల్పడ్డ విద్యార్థి**
**- విధ్యాధికారికి ఫిర్యాదు చేసిన తల్లితండ్రులు**
**- టీచర్ కళ్యాణి పై చర్యలు తీసుకోవాలి**
**- విద్యార్థి సంఘాల డిమాండ్**
**- టీచర్ కళ్యాణి పై చర్యలు తీసుకుంటాం**
**- జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్**

**నాగర్ కర్నూల్, ఏప్రిల్ 08 ప్రజా జ్యోతి**

గురుకులాల్లో టీచర్ల ఆగడాలు రోజు రోజుకు శృతిమించుతున్నాయి, మొన్న ఒక ప్రిన్సిపల్ అసభ్యంకర పదజాలంతో విద్యార్థిని దూశించిన సంఘటన మరువకముందే ఈ నెల 7 సోమవారం నాగర్ కర్నూల్ మున్సిపల్ పరిధిలోని నాగనూల్ కస్తూర్బా పాఠశాలలో కళ్యాణి అనే మరో ఇంగ్లిష్ టీచర్ సైకోగా మారి రెచ్చిపోఇంది. యామిని అనే విద్యార్థి ఇతర టీచర్లతో చనువుగా ఉండడం ఓర్వలేక స్టడీ అవర్స్ కు ఆలస్యంగా వచ్చిందనే కోపంతో అమ్మాయిని టార్గెట్ చేసి మూడు గంటల పాటు నిలిచోబెట్టి కనీసం తాగేందుకు మంచినీళ్లు, వాష్ రూమ్ కు వెళ్లేందుకు కూడా అనుమతి ఇవ్వకుండా వేధించడంతో విద్యార్థిని యామిని మనస్థాపానికి గురై ఎవరికీ చెప్పుకోలేక కత్తితో చేయి కోసుకొని ఆత్మహత్యకు యత్నించడంతో గమనించిన ఇతర టీచర్లు స్పందించి ప్రమాదం జరగకుండా అప్రమత్తమవడం తో పెద్ద ప్రమాదం తప్పింది. జరిగిన విషయాన్ని తల్లిదండ్రులకు తెలపడంతో యామిని తల్లిదండ్రులు పాఠశాలకు వచ్చి టీచర్ కళ్యాణి పై చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాధికారిని డిమాండ్ చేశారు. విద్యార్థిని యామినికి విద్యార్థి సంఘాలు మద్దతు తెలిపి పాఠశాలకు చేరుకొని టీచర్ కళ్యాణి పై చర్యలు తీసుకోవాలని ధర్నా నిర్వహించారు. విద్యాశాఖకు మంత్రి లేకపోవడం తో ఇలాంటి ఈ సమస్యలు ఎదురవుతున్నాయని,జిల్లాలో ప్రతిరోజు ఏదో ఒక గురుకుల పాఠశాలలో ఇలాంటి సంఘటనలు చోటు చేసుకుంటున్నాయని విద్యార్థి సంఘాలు మండిపడుతున్నాయి. టీచర్ కళ్యాణి పై చట్టపర చర్యలు తీసికుంటాం జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్ ఫిర్యాదు మేరకు జిల్లా విద్యాధికారి ఏ.రమేష్ కుమార్ సోమవారం గురుకుల పాఠశాలకు చేరుకొని జరిగిన సంఘటన పై విచారణ చేపట్టారు. అనంతరం జిల్లా విద్యాధికారి మాట్లాడుతూ టీచర్ కళ్యణి పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆందోళన విరమించి సహకరించాలని విద్యార్థి సంఘాలకు, తల్లి దండ్రులకు హామీ ఇచ్చారు.

# అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా "పోషణ పక్షోత్సవాలు"

**మల్దకల్ ఏప్రిల్ 08 (ప్రజాజ్యోతి ప్రతినిధి):**



పోషణ పక్షోత్సవాలులలో భాగంగా మల్దకల్ ఆరవ అంగన్వాడి కేంద్రం ఎస్సీ కమ్యూనిటీ హాల్ లో ఏర్పాటు చేసిన గర్భిణీ స్త్రీ ల సమావేశం లో పాల్గొని,గర్భిణీ స్త్రీ ఆరోగ్యంపై 1000 రోజుల ప్రాముఖ్యత గురించి గర్భిణుల్లో కచ్చితమైన బరువు పెరుగుదల గురించి మరియు, 2 సం.రాల లోపు వయసు గల పిల్లల సంరక్షణ లపై ఆరోగ్య సలహాలు, సూచనలు మరియు పోషకాహార జాగ్రత్తలు పాటించాలని ఆ కాలనీ వాసులకు వివరించారు. "పోషణ పక్షం"కార్యక్రమాల ను షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలని తెలియజేశారు.అనంతరం పోషణ ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. తల్లిదండ్రుల సమక్షం లో పిల్లల బరువులు ఎత్తులు తూచడమైనది. ఈ కార్యక్రమంలో మండల ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగరాణి, గ్రామ పంచాయతీ కార్యదర్శి తిరుమలేష్ ,చైల్డ్ లైన్ ప్రకాష్, బ్లాక్ కోఆర్డనేటర్ శశికళ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ సురేఖమ్మ,లక్ష్మీ రంగమ్మ, మహేశ్వరమ్మ, నవీన,పుష్ప,సునీత,గర్భిణీ స్త్రీలు,ఏజి గర్ల్స్ తల్లులు, హాజరయ్యారు

# కొంపల్లిలో నూతన పాజిటివ్ హాస్పిటల్ ప్రారంభం

**- కాంగ్రెస్ నేత నర్సారెడ్డి భూపతిరెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం**




**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 8(ప్రజా జ్యోతి)**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని కొంపల్లి మున్సిపాలిటీలో నూతనంగా ఏర్పాటు చేసిన పాజిటివ్ హాస్పిటల్ ప్రారంభోత్సవంలో నియోజకవర్గ కో ఆర్డినేటర్ ఉజ్మా శాకీర్, నియోజకవర్గ ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి కలిసి పాల్గొన్న లిటీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్,మాజీ సర్పంచ్ జిమ్మి దేవేందర్, గోపాల్ రెడ్డి, శ్రీనివాస్, ఖదీర్ తదితరులు పాల్గొన్నారు.

# ఏఐసీసీ మరియు టీపీసీసీ ఆదేశాల మేర మేరకు జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్

**కార్యక్రమంలో పాల్గొన్న టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సొంటిరెడ్డి పున్నారెడ్డి**




**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 8(ప్రజా జ్యోతి)**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం : 125 డివిజన్ గాజులరామారంలో డివిజన్ అధ్యక్షులు ఎండి లాయక్ జై బాపు..జై భీమ్.. జై సంవిధాన్ ఏర్పాటు చేసినటువంటి కార్యక్రమంలో భాగంగా శ్రీరామ్ నగర్ లో పాదయాత్రలో పున్నారెడ్డి మరియు కూన శ్రీ నివాస్ గౌడ్ పాల్గొనడం జరిగినది. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ కాంగ్రెస్ మహిళా వైస్ ప్రెసిడెంట్ అంజలి యాదవ్ డివిజన్ సీనియర్ నాయకులు బుచ్చి రెడ్డి ,రషీద్ బేగ్, సంజీవరెడ్డి బలరాం, రజాక్, గఫర్,మరలింగ ,హర్భజన్ సింగ్, అన్వర్ ,పవన్ మొయిన్, జమీర్, లాల్ మహ్మద్, పాషా, అమీర్, ప్రసాద్, మహేష్, రహీం, రెహనా బేగం లక్ష్మి, కాజా కుత్బుల్లాపూర్ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ సాయి డివిజన్ మైనారిటీ ఉపాధ్యక్షులు సల్మాన్,అజయ్, డివిజన్ జనరల్ సెక్రెటరీ సందీప్ గౌడ్ దేవరాజ్, సతీష్, ప్రవీణ్ మరియు డివిజన్ సీనియర్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# హైకోర్టు సంచలన తీర్పు

**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి**




దిల్సుఖ్ నగర్ జంట పేలుళ్ల కేసులో హైకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. ఈ కేసులో ఐదుగురు నిందితులకు ఉరిశిక్ష విధించడం తో ఈరోజు దిల్సుఖ్ నగర్ వీధుల్లో మిఠాయిలు పంచి ఆనందం వ్యక్తం చేయడం జరిగింది. కార్యక్రమంలో ప్రవీణ్ రెడ్డి శివ, శ్రీనాథ్, చందు గౌస్ తదితరులు పాల్గొన్నారు


# గద్వాల టౌన్ ఎస్ఐ పై చర్యలు తీసుకోవాలి



- స్టేషన్ దగ్గరికి పిలుచుకొని ఫోన్ లాక్కొని చేయి చేసుకోవడం జరిగింది
- నేను చెప్పినట్టు వినకపోతే ఎన్కౌంటర్ చేసి చంపేస్తా ఎవరికన్నా చెప్పుకో అంటున్న ఎస్ఐ
- న్యాయంచేయాలనికోరినపట్నం సత్యనారాయణ

గద్వాల (ప్రజా జ్యోతి) ఏప్రిల్ 08:

జోగులంబ గద్వాల జిల్లా గద్వాల టౌన్ ఎస్ఐ కళ్యాణ్ కుమార్ (భూమి)సివిల్,వ్యవహారంలోజోక్యం చేసుకొని పట్నం సత్యనారాయణ అనే వ్యక్తిపై చేయించుకుని పచ్చిబూతులతోదుర్భాషలాడి నేను చెప్పినట్టు వినకుంటే ఎన్ కౌంటర్ చేసిచంపుతానని,భయభ్రాంతులకుగురిచేశారని గద్వాలజిల్లా డీఎస్పీకి ఫి ర్యాదుచేశానని గద్వాల్ టౌన్ ఎస్ఐ పై చట్ట పరమైన చర్యలుతీసుకుని తనకు న్యాయం చేయాలని పట్నం సత్య నారాయణ మాట్లాడిన విజువల్స్ సామాజికమాధ్యమాలలో వైరల్గా మారింది. వివరాల లోకి వెళితే జోగు జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండలం ఎర్రవల్లి చౌరస్తా గ్రామాని కి చెందిన కీర్తిశేషులు పట్నం తిమ్మప్ప కుమారుడు, పట్నంసత్యనారాయణ అనే వ్యక్తి వారి కుటుంబ సభ్యులకు సంబంధించినటువంటి భూమివ్య వహారం, విషయమై గద్వాల పోలీస్ స్టేషన్ నుంచి ఫోన్ వచ్చిందని పట్నం.సత్యనారాయణ మూడవ చిన్నాన్న పట్నం వెంకట నరసయ్య వెళ్లగా గద్వాల శివారులోని మీకు మీ భాగస్తులైన పట్నంశేషాద్రి,పట్నంపద్మమ్మకు చెందిన సర్వేనెంబర్ 730, 733 లకుసంబంధించిన భూమి లో మీలో ఒక భాగం శేషాద్రి ప్రైవేటు సర్వేయర్ చేత తమ భాగం భూమిని సర్వే చేయిం చుకుని హద్దురాళ్లు పాతించు కుంటాడని జెసిబి ద్వారా భూమిని చదును చేయించు కున్నాడని అందులో షెడ్డులు నిర్మించు కుంటాడని దానికి మీరందరూ ఒప్పుకొని ఎలాంటి చర్యలకు అడ్డుపడకుండా ఉండాలని ఎస్సై కళ్యాణ్ కుమార్ ఒత్తిడి చేశారు దనికి మేము ఒప్పుకోలేదని ఇది మా పెద్దలనుండి వంశం పారపర్యంగా మాకు సంక్రమించిన భూమి అని పట్నం సత్య నారాయణ చెప్పడంతో మాబంధువుల పక్షానఎస్ఐ మాట్లాడుతూ, ప్రైవేటు సర్వేయర్ చేత భూమిని సర్వే చేయించుకోవాలని,కాదని అభ్యంతరం చేస్తే మీ పై క్రిమినల్ కేసులు పెట్టి జైలుకుపంపిస్తానని బెదిరించడం జరిగింది మరియు పొలం సర్వేను మీరు అడ్డుకోలేరని పచ్చిబూతులు తిడుతూ నానారకాల దుర్భాషలాడారని భయభ్రాంతులకు గురి చేశారని, ఇట్టి విషయం పై గద్వాల జిల్లా డిఎస్పి కి ఫిర్యాదుచేశామని పట్నం సత్య నారాయణ మీడియాకు తెలిపారు. పోలీస్ స్టేషన్లో ఎస్ఐ నన్ను బెదిరించిన, సమయంలోనాకు సంబంధించినటువంటి వ్యక్తులు కూడా అందుకు సాక్షులుగా ఉన్నారు నా పై చేయి చేసుకొని మమ్మల్ని పచ్చి బూతులు మాట్లాడి మాపై అక్రమ క్రిమినల్ కేసులు పెట్టిఎన్కౌంటర్ చేసి చంపేస్తానని మమ్మల్ని బెదిరించిన ఎస్ఐ పై చర్యలు తీసుకోవాలి.



# రాజ్యాంగాన్ని మార్చే కుట్ర చేస్తున్న బీజేపి

చిన్నకోడూర్ ,ఏప్రిల్ 8 (ప్రజా జ్యోతి):

గడచిన పార్లమెంటు సమావేశాల్లో బిజెపి కేంద్రమంత్రి అమిత్ షా ప్రపంచ దేశాల్లోనే గొప్పదైనటువంటి మన భారత రాజ్యాంగాన్ని అవమానించి రాజ్యాంగాన్ని మార్చే కుట్ర చేయడాన్ని మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్ పాదయాత్ర కు వచ్చిన కోర్డినేటర్లు సీనియర్ నాయకులు షాకి ఆనంద్, జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ షాబుద్దీన్ ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గల్లి నుండి ఢిల్లీ వరకు రాజ్యాంగ పరిరక్షణ ధ్యేయంగా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త జై భీమ్ జై బాపు జై సంవిధాన్ అనే నినాదంతో ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ,బావి భారత ప్రధాని రాహుల్ గాంధీ ,పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ ఆదేశాల మేరకు . మండల పరిధిలో గత ఐదు రోజులుగా ప్రారంభమైన రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర గాడిచర్లపల్లి, చౌదారం, మేడిపల్లి గ్రామాలు కలియతిరిగి .రాజ్యాంగంపై బీజేపీ చేస్తున్న కుట్రను ప్రతి పౌరుడికి వివరిస్తూ దాన్ని ఎలా తిప్పి కొట్టాలో తెలియ జేస్తూ సాగిపోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు చందు, శ్రీకాంత్, కిసాన్ సెల్ జిల్లా కార్యదర్శి పాకాల భూపతి రెడ్డి, తిరుపతిరెడ్డి,అనిల్, ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ రాజేష్, ఫిషర్మెన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట్, వికలాంగుల జిల్లా అధ్యక్షులు సింగరాల రాజు, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ప్రశాంత్, యూత్ కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షులు జయంత్, జగన్,నాయకులు శేషు, వేణు, రాకేష్, ఉడుత నాగరాజు,రాజు, భాస్కర్, రాజు, గణేష్,ఎల్లారెడ్డి, హరిబాబు, సలీం తదితరులు పాల్గొన్నారు.



# ఎన్ని కష్టాలు వచ్చినా చదువుకు దూరం కావొద్దు..... టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సొంటి రెడ్డి పున్నారెడ్డి.

కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 8(ప్రజా జ్యోతి)

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 డివిజన్ గాజులరామారంలో గల జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులతో కలిసి సంపక్తి భోజనం చేస్తూ విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్న పున్నారెడ్డి. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత విద్యకు చాలా ప్రాధాన్య తేవడం జరుగుతుందని తెలియజేయడమైనది. రాబోయే రోజుల్లో నియోజకవర్గానికి ఒక ఇంటిగ్రేటెడ్ స్కూల్ని కూడా ప్రారంభించబోతున్నామని చెప్పి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంతకు ముందే తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు లాల్ మొహమ్మద్, మరలింగ పవన్ , హర్భజన్ సింగ్, అన్వర్ సాయి కాంత్, సందీప్ పాల్గొన్నారు.



## బ్రోచర్ ఆవిష్కరణ




ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి

హోమియోపతిక్ మెడికల్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ , హిమాయత్ నగర్ , హైదరాబాద్ వారు హోమియోపతి వైద్య సృష్టి కర్త డా.శామ్యూల్ హానిమన్ 270 వ జయంతిని పురస్కరించుకొని నిర్వహిస్తున్న ఒక్కరోజు సైంటిఫిక్ సెషన్' హోమియో ఫెస్ట్ 2K25' బ్రోచర్ ని జూపల్లి బాలమ్మ ఆడిటోరియం లో హెచ్. ఎం. ఏ.టి అధ్యక్షుడు డా. కె. గోపాలకృష్ణ ఆవిష్కరించారు. ఈ నెల 30 వ తేదీన ఖైరతాబాద్లోని ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ ఆడిటోరియంలో హోమియో ఫెస్ట్ని ఘనంగా నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమంలో తెలంగాణ లోని అన్ని హోమియో వైద్య కళాశాలల విద్యార్థులు , పోస్ట్ గ్రాడ్యుయేట్ లు వివిధ పోటీల్లో పాల్గొంటారని వీరితో పాటు నగరంలోని ప్రాక్టిషనర్లు అధికసంఖ్యలో హాజరు కాగలరని తెలి పారు. ఈ సందర్భంగా అన్ని ప్రముఖ హోమియో మందుల కంపెనీల ప్రతినిధులను ఆహ్వానించి వివరాలు తెలియజేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డా.జి.దుర్గాప్రసాద్ రావు మాట్లాడుతూ విద్యార్థుల కార్యక్రమాలతో పాటు డా.ఎన్. రామయ్య స్మారక ఉపన్యాసాన్ని ప్రసంగించటానికి ఇండోర్ నుండి ప్రముఖ హోమియో వైద్యుడు డా.వైభవ్ జైన్ అగ్రో హోమి యోపతి అంశం పై ప్రసంగించనున్నారని తెలిపారు. ట్రెజరర్ డా.వేణుగోపాల్ గౌరి , ఉపాధ్యక్షులు డా. మధు వారణాశి , డా. మాణిక్ ప్రభు , డా.ఆనంద్ రావు. ఎం , డా.రాజేశ్రీ షా , సహాయ కార్యదర్శులు డా. ఎన్.యస్. రఘురాం, డా. గణేష్ ఆచార్య ,డా. అన్న పూర్ణ మంతా ,డా. సాయి శృతి , ఆర్గనైజింగ్ కార్యదర్శులు డా. గౌతమ్ రాళ్ళబండి ,డా.చాముండేశ్వరి కె, మెంబర్లు డా. సతీష్ కృష్ణ, అరుణ్ కాంత్, డా హర్షిత, డా. మహేక్ తదితరులు పాల్గొన్నా రు.

## గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

– టంగుటూరి నరసింహారెడ్డి




నందిగామ, ఏప్రిల్ 08(ప్రజాజ్యోతి):

జిపి కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఫరూక్నగర్ ఎంపీడీవో కు విన్నపత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా టంగుటూరి నరసింహారెడ్డి మాట్లాడుతూ జిపి కార్మికులకు రెండు నెలల వేతనాలు మాత్రమే అకౌంట్లో వేశారని మరో మూడు నెలల వేతనాలు పెండింగ్లో ఉన్నా యని వెంటనే వేయాలని ఆయన ఎంపీడీవోని కోరారు జిపి కార్మికులకు పిఎఫ్ ఈఎస్ఐ లేదు ఇన్సూరెన్స్ సౌకర్యం కూడా లేదు వెంటనే వారికి ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని జిపి కార్మికులకు పర్మనెంట్ గుర్తింపు కార్డులు ఇవ్వాలని ఆయన అడిగారు గ్రామ పంచాయతీ కార్మికులుగా ఎస్సీ ఎస్టీలు మాత్రమే పనులు చేస్తున్నారు కానీ వారికి పనికి తగ్గ వేతనం లేదని 26 వేల కనీస వేతనాన్ని అమలు పరచాలని ఆయన డిమాండ్ చేశారు ఎంపీడీవో గారు మాట్లాడుతూ మీరు పెట్టిన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వానికి పంపుతానని త్వరగా మా పరిధిలో ఉన్న సమస్యలను పరిష్కరించి మిగతావన్నీ కూడా ప్రభుత్వ పరిధిలోవి కాబట్టి వాటిని ప్రభుత్వం పరిష్కరించే విధంగా కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్ధుల జంగయ్య శాతవి డివిజన్ ఉపాధ్యక్షులు కె రాజు నాయక్ శంకర్ నాయక్ జిపికార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ప్రతినెల మొదటి శనివారం ప్రత్యేక ప్రజావాణి ని సద్వినియోగం చేసుకోవాలి

**– జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు**



సంగారెడ్డి, ఏప్రిల్ 8 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :– దివ్యాంగుల ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అడిషనల్ కలెక్టర్ జిల్లా సంక్షేమ అధికారి, డిఆర్ఓ తదితరులు పాల్గొన్నారు మొత్తము 23 దరఖాస్తులు వచ్చి ఉన్నాయి దివ్యాంగుల కొరకు ప్రతినెల మొదటి శనివారంలో ప్రత్యేక ప్రజావాణి కొనసాగుతుందని ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు త్వరితగతను పూర్తి చేయాలని కలెక్టర్ గారు జిల్లా అధికారులకు ఆదేశించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యల పై సమగ్రంగా చర్చించి త్వరితగతిన పరిష్కరించాలని చెప్పారు. సదరం సర్టిఫికెట్, రెన్యూవల్ కోసంసంబంధిత దివ్యాంగులకు ఫోన్ చేసి సమాచారం అందించాలని సూచించారు. సదరం క్యాంపులో స్లాట్ బుకింగ్ కోసం మొబైల్ యాప్లో సిటిజన్ స్లాట్ బుకింగ్ సదుపాయం ఏర్పాటు చేయాలని చెప్పారు. నెలలో రెండుసార్లు సదరం స్లాట్ బుకింగ్, నిర్వహించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లో వైద్యారోగ్య శాఖ, డీఆర్డీఏ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. (5వ తేదీ శనివారం రోజు సెలవు ఉన్నందున ఈ రోజు మంగళ వారం నిర్వహించడం జరిగింది. ఇక ప్రతి నెల మొదటి శనివారమే దివ్యాంగుల ప్రజావాణి నిర్వహించబడును)

## పెండింగ్ పనులు పూర్తి చేయాలి

**– జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు**



సంగారెడ్డి, ఏప్రిల్ 8,ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :– సంగారెడ్డిలోని మహిళా ప్రాంగణంలో నూతనంగా నిర్మించి నటువంటి ప్రభుత్వ వృద్ధాశ్రమం, బాల రక్షాబంధన్ ను సందర్శించ డం జరిగింది. వృద్ధాశ్రమంలో వృద్ధులకు ఉండ వలసినటువంటి మౌలిక సదుపాయాల గురించి కూలంకషంగా DWO లలిత కుమారి, వనజరెడి –Red cross society DE దీపక్ లతో చర్చించడం జరిగింది. వయో వృద్ధులకు అవసర మైన సదు పాయాలు సమకూర్చాలని తెలపడం జరిగింది వయో వృద్ధుల ఆశ్రమానికి అవసరమైనటువంటి కిచెన్ రూమ్,wash ఏరియా, నడవడానికి వాకింగ్ ఏరియాను కూడా స్థలాన్ని కేటాయించడం జరిగింది. తదుపరి బాలరక్ష భవన్ ను సందర్శించి ప్రతి రూమును కూడా పరిశీలించడం జరిగింది. బాలరక్ష భవన్ లో సిబ్బంది ఉంటారని తెలిపారు.తదనంతరం రెడ్ క్రాస్ సొసైటీ వారు ఏర్పాటు చేయనున్నటువంటి జనరిక్ మెడికల్ షాప్ స్థలాన్ని పరిశీలించడం జరిగింది మరియు ఐకెపి మహిళల యొక్క పెట్రోల్ బంక్ స్థలాన్ని కూడా పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లలిత కుమారి , రెడ్ క్రాస్ సొసైటీ సెక్రటరీ వనజా రెడ్డి, డి ఈ దీపక్ , రత్నం, సతీష్, వెంకటేష్, మేనేజర్ సుగుణమ, ప్రసాద్,SAKHI Kalpana తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని కాపాడుకోవడం మనందరి బాధ్యత




సిద్దిపేట ( ప్రజా జ్యోతి) రాజ్యాంగాన్ని కాపాడుకోవడం మన అందరి బాధ్యత అని సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జి పూజలహరి కృష్ణ సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు. సిద్దిపేటలో ఏఐసిసి ఆదేశాల మేరకు జై బాపు జై భీమ్ జై సంవిధాన్ చేపట్టిన రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రను వార్డులలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తల తో సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ మంగళవారం 38 17 18 వార్డులలో వాడి ఇంచార్జ్ భైరి నాగమణి భైరీ ప్రవీణ్ సీతా బాలుపాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం ఏర్పడడంతో అధ్యయనం చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు అందరి బాగోగులు కోసం రాజ్యాంగాన్ని రచించారు అని అన్నారు. అలాంటి మహోన్నతమైన వ్యక్తి రాజ్యాంగం రాస్తే ఆ వ్యక్తిని అవమానించేలా కేంద్ర బిజెపి ప్రభుత్వం అవమానం చేస్తున్నది అని అన్నారు. అధికార అహంతో రాజ్యాంగాన్ని కేంద్ర మోదీ ప్రభుత్వం అవహేళన చేస్తున్నది అని అన్నారు. అధికారం ఎప్పటికీ శాశ్వతం కాదని ప్రజలు త్వరలోనే మోదీ ప్రభుత్వాన్ని గద్దె దించుతారు అని అన్నారు. రాజ్యాంగాన్ని మనం అందరం కలిసి పరిరక్షించుకోకపోతే మన హక్కులు కూడా కేంద్ర ప్రభుత్వం హరించుకుపోతుంది అని అన్నారు. అన్ని వర్గాల వారితోపాటు మైనార్టీ వర్గానికి కూడా బిజెపి ప్రభుత్వం మోసం చేస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో బొమ్మల యాదగిరి, మార్కసతీష్ గౌడ్ గంప మహేందర్ సాకి ఆనంద్ ముద్దం లక్ష్మీ పూజల గోపి శబుద్దీన్ సతీష్ నజ్జు వహీద్ ఖాన్ అర్షద్ దయాఉద్దీన్ రాషాడ్. సాయి ప్రతాప్ రాకేష్ అరవింద్ సంతోష రజిని సన రేణుక భవాని నాయకులు పాల్గొన్నారు

# మాదకద్రవ్యాల నిషేధాన్ని పగడ్బందీగా అమలు చేయాలి:స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గ్యాంగ్వార్



నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఏప్రిల్08: నారాయణపేట జిల్లాలో మాదకద్రవ్యాల నిషేధాన్ని పగడ్బందీగా అమలు చేయాలని స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గ్యాంగ్వార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ లోని విసి హాల్ లో మాదకద్రవ్యాల నిషేధం (యాంటీనార్కోటిక్) పై ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడు తూ జిల్లాలో గంజాయి సాగు జరగకుండా వ్యవసాయ శాఖ అధికారులు పటిష్ఠ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని జూనియర్, డిగ్రీ కళాశాలలో యాంటీ డ్రగ్ కమిటీలను ఏర్పాటు చేయాలని, ఆయా కమిటీల నేతృత్వంలోమాదకద్రవ్యాల నిషేధంపై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. కేవలం గంజాయి కాకుండా బీడీ, సిగరెట్, మద్యం లాంటివి కూడా విద్యార్థుల పై ప్రభావం చూపే ఆస్కారం ఉందని, కళాశాలల్లో అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. డి.ఎస్.పి నల్లపు లింగయ్య స్పందిస్తూ జిల్లాలో 109 అన్ని జూనియర్, డిగ్రీ కళాశాలలో యాంటీ డ్రగ్ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అలాగే గంజాయి సాగు, సరఫరాకు సంబంధించి జిల్లాలో 2022లో మూడు కేసులు, 2024 లో మూడు కేసులు నమోదు అయ్యాయని ప్రస్తుతంట్రయల్ నడుస్తున్నాయని డి.ఎస్.పి వివరించారు. ఇకపై జిల్లా లో మరెక్కడా ఇలాంటి కేసులు నమోదు కావడానికి వీలు లేకుండా రెవెన్యూ, వ్యవసాయ శాఖ, పోలీస్, ఎక్సైజ్ శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. అధికారులు మాదకద్రవ్యాల నిషేధంపై క్షేత్ర స్థాయిలో నిఘా పెట్టాలని ఆదేశించారు. జిల్లాలో గంజాయి సాగును పూర్తిగా నిషేధించాలన్నారు. మాదక ద్రవ్యా ల నిషేధిత జిల్లాగా నారాయణపేట ను మార్చాలని, అందుకోసం సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. వచ్చే సమావేశానికి జిల్లా ఆరోగ్య శాఖ అధికారి, సైకాలజిస్టు కూడా అందుబాటులో ఉండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మేఘా గాంధీ, ఎక్సైజ్ సి ఐ లు అశోక్ కుమార్, బాల కృష్ణ, ఎస్ఐ లు గురవయ్య, ఎల్.ఎస్. శిరిషా, అటవీ శాఖ అధికారి సత్య నారాయణ, డీపీ ఆర్ ఓ ఎం.ఏ. రషీద్, డీ.ఐ.ఈ.వో సుదర్శన్, డీఈఓ గోవిందరాజులు, సీ సెక్షన్ అధికారిని అఖిల ప్రసన్న, తదితరులు పాల్గొన్నారు.

# సింహాచలం వృత్తి పట్ల త్రిపుర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన పిఎస్ సి చైర్మన్ గాంధీ



శేరిలింగంపల్లి, ఏప్రిల్ 08 (ప్రజాజ్యోతి): ట్రాఫిక్ విధులు నిర్వహిస్తున్న మియపూర్ పోలీస్ స్టేషన్ లో హెూంగార్డ్ గా విధులు నిర్వహిస్తున్న సింహాచలం మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ సోమవారం రాత్రి మియపూర్ మెట్రో స్టేషన్ 600 పిల్లర్ వద్ద ట్రాఫిక్ విధులు నిర్వహిస్తున్న ముగ్గురు పోలీసులపై కూకట్పల్లి నుండి మియపూర్ వైపు వేగంగా దూసుకువచ్చిన లారీ వలన అక్కడే విధులు నిర్వహిస్తున్న హెూంగార్డ్ సింహాచలం మృతి చెందడం చాలా బాధకరమైన విషయం అని,వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుణ్ణి మనసారా ప్రార్థిస్తున్నాము అని,వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని, ప్రభుత్వం తరపున సహాయం అందేలా తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలో ఉంటాయి అని,వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని పీఏసీ చైర్మన్ గాంధీ తెలియచేసారు .అదేవిధంగా హాస్పిటల్లో చికిత్స పొందుతున్న కానిస్టేబుల్ వికేందేర్,రాజవర్ధన్ లు కూడా త్వరగా కోలుకోవాలని కోరుకుంటునాని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.

# గ్యాస్ సిలిండర్ ధరలను పెంచి ప్రజలను హింసిస్తున్న బిజెపి.

**– సిపిఐ, ఎన్ ఎఫ్ ఐ డబ్లు నాయకులు**

**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 8(ప్రజా జ్యోతి)**




కేంద్ర ప్రభుత్వం నిన్న గ్యాస్ సిలిండర్ ధర పైన 50 రూపాయలు అలాగే పెట్రోల్ డీజిల్ పైన రెండు రూపాయల ట్యాక్స్ ను పెంచడానికి నిరసిస్తూ నేడు సిపిఐ మరియు మహిళా సమైక్య ఆధ్వర్యంలో జగద్గిరి గుట్ట అవుట్ పోస్ట్ వద్ద గ్యాస్ సిలిండర్తో నిరసన నిర్వహించి నరేంద్ర మోడీ ఫోటోను దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమామహేష్ మాట్లాడుతూ అంతర్జాతీయ వ్యాప్తంగా చమరు ధరలు, గ్యాస్ ధరలు తగ్గుతుంటే ఇక్కడి బిజెపి కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు గ్యాస్ సిలిండర్ పైన పెట్రోల్ డీజిల్ పైన ధరలు ఎందుకు పెంచాల్సి వస్తుందో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాల్సిందిగా డిమాండ్ చేశారు. కాంగ్రెస్ హయాంలో బ్యారేల్ ధర 120 రూపాయలు ఉన్నప్పుడు లీటర్ పెట్రోల్కి 65 ఉండేదని నేడు అదే చమరు బ్యారెల్ ధర 60 రూపాయలు ఉంటే పెట్రోల్ డీజిల్ ధరలు 100 రూపాయలు పైబడి ఉన్నాయని, నరేంద్ర మోడీ ధరలు తగ్గిస్తానని చెప్పి ఎన్నికల్లో గెలిచి మాట తప్పి ధరలను పెంచుకుంటూ పోతున్నాడని బిజెపి ప్రభుత్వం అంటేనే సామాన్య ప్రజల పైన ధరలు పెంచి వారిని తిండికి, విద్యకు దూరం చేసి ఉత్తర భారత దేశ వ్యాపారస్తులకు లక్షల కోట్లు కట్టబెట్టే పార్టీ బిజెపి అని, ఈ సమస్యలను ప్రజలు చర్చించకుండా చేయడానికి దేవుడి పేరుతో,మతం పేరు తో రాజకీయం చేస్తూ అసలైన సమస్య నుండి దారి మళ్ళిస్తుంటారని కావున ప్రజలు బిజెపి హాయంలో ఉన్న ధరలను, కమ్యూనిస్టులు మద్దతుగా ఉన్న యూపీఏ ప్రభుత్వంలో ఉన్న ధరలను బేరిజు వేసుకొని ఎవరు ప్రజల కోసం పని చేస్తారో ఆలోచించాలని కోరారు. నిత్యవసర ధరలు పెరగడం వల్ల ఈ దేశంలో 80 శాతం ఉన్న హిందువులు కూడా ఇబ్బంది పడుతున్నారని హిందువుల పార్టీ అని చెప్పుకునే బిజెపి తన రాజకీయాల కోసమే హిందూ అనే పదాన్ని వాడుకుంటున్నది తప్పించి హిందూ ప్రజలకు మోసం చేస్తున్నటువంటి ఏకైక పార్టీ బిజెపిని అన్నారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని ఇప్పటికైనా ఒళ్ళు దగ్గర పెట్టుకొని బిజెపి ధరలు తగ్గించకపోతే రానున్న కాలంలో బిజెపిని గద్దె దించే పరిస్థితి ఏర్పడుతుందని కావున వెంటనే పెంచిన గ్యాస్ సిలిండర్ల ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. జాతీయ మహిళా సమైక్య (ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ ) జిల్లా అధ్యక్షురాలు హైమావతి మాట్లాడుతూ ఇప్పటికే ధరల పెరుగుదలతో ప్రజలు ఇబ్బంది పడుతుంటే మళ్లీ బిజెపి ప్రభుత్వం ధరలు పెంచడం వల్ల పేద మధ్యతరగతి ప్రజలకు ఆర్థికంగా చాలా నష్టమని కావున పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని లేనిపక్షంలో మహిళా సమైక్య ఆధ్వర్యంలో మహిళలను చైతన్యవంతం చేసి పెరిగిన ధరలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాటం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు రాములు, శాఖ కార్యదర్శి సహదేవరెడ్డి, ప్రజానాట్యమండలి అధ్యక్షుడు బాబు, మహిళా సమైక్య నాయకురాలు జయమ్మ, ప్రమీల, కావ్య, సిపిఐ నాయకులు ఇమామ్, బాలరాజు, ప్రభాకర్, వెంకటాచారి, నరసింహ, బిక్షపతి, యువజన నాయకులు జంబు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

---

## ఎంపిపిఎస్ పాఠశాల వార్షికోత్సవంలో కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 08 (ప్రజాజ్యోతి):**



నాణ్యమైన విద్యతో పాటు సామాజిక సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. శేరిలింగంపల్లి డివిజన్ లోగల మసీద్బండ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం పాఠశాల హెచ్ఎం వారి బృందం కార్పొరేటర్ని శాలువా కప్పి షీల్డ్ బహుకరించి సత్కరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... తన డివిజన్ లోగల సురభి కాలనీలోని చుట్టుపక్కల ప్రాంతాలలో నివసిస్తున్న నిరుపేద కుటుంబానికి చెందిన విద్యార్థుల భవిష్యత్తు కొరకు ఆనాడు స్టేట్ సోషల్ వెల్ఫేర్ బోర్డు చైర్పర్సన్ అండ్ రాగం సుజాత నాగేందర్ యాదవ్ సొంత ఖర్చులతో నిర్మించబడిన ఎంపీపీఎస్ పాఠశాలలోని విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నతమైన చదువులు చదవడానికి దోహదపడుతున్నారని చదువు పట్ల తమకున్న అపారమైన ప్రేమ, గౌరవమని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు బాగా పనిచేస్తున్నాయని నాణ్యమైన విద్యతో పాటు సామాజిక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. విద్యార్థులలో చదువుతో పాటు క్రమశిక్షణ ప్రభుత్వ పాఠశాలల్లో లభిస్తుందని ప్రభుత్వ పాఠశాలలో పటిష్టంగా పనిచేస్తున్నాయని అన్నారు. చదువుతో పాటు నైతిక విలువలు పెంపొందించుకోవాలని అన్ని రంగాలలో రాణించాలని విద్యార్థి దశ నుండి సామాజిక స్పృహ లక్ష్యాలను అలవర్చుకోవాలని, ఇతరులకు సహాయపడే గుణమును పెంపొందించుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి మండల ఎంఈఓ వెంకటయ్య, సదానంద యాదవ్, ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ ఉమాదేవి, పి ఆర్ టి యు టీఎస్ జిల్లా అధ్యక్షులు సామల మహేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి, గౌరవ అధ్యక్షులు రాఘవేందర్, మండల పి ఆర్ టి యు టీఎస్ అధ్యక్షులు హనుమంతు, ప్రధాన కార్యదర్శి రవీందర్ రెడ్డి, దర్గా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు తాజ్ బాబు, శేర్లింగంపల్లి కాంప్లెక్స్ ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు బల్వంత్ రెడ్డి, కొండాపూర్ పాఠశాల మాజీ హెడ్మాస్టర్ పల్లె అనంతరెడ్డి, యూసుఫ్, సురభి కాలనీ ఎంపీపీఎస్ హెచ్ఎం పాండురంగారెడ్డి, కొండాపూర్ పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు వారి తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

---

## మియాపూర్ ట్రాఫిక్ పోలీస్ పోలీస్ స్టేషన్ పరిధిలో హెూంగార్డ్ సింహాచలం మృతి

**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 08 (ప్రజాజ్యోతి):**



ట్రాఫిక్ విధులు నిర్వహిస్తున్న మియపూర్ పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ (హెూంగార్డ్) మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు వి.జగదీశ్వర్ గౌడ్. సోమవారం రాత్రి మియపూర్ మెట్రో స్టేషన్ 600 పిల్లర్ వద్ద ట్రాఫిక్ విధులు నిర్వహిస్తున్న ముగ్గురు పోలీసులపై కూకట్పల్లి నుండి మియపూర్ వైపు వేగంగా దూసుకువచ్చిన లారీ అక్కడే విధులు నిర్వహిస్తున్న హెూంగార్డ్ సింహాచలం మృతి చెందడం చాలా బాధ కలిగించిందని వారి కుటుంబానికి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాము అని అన్నారు. హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న కానిస్టేబుల్ వికేందేర్,రాజవర్ధన్ త్వరగా కోలుకోవాలని ఆయన కోరుకున్నారు.

---

## కాలనీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి..!

**– కౌన్సిలర్ హేమ దేవేందర్ ముదిరాజ్**

**నందిగామ, ఏప్రిల్ 08(ప్రజాజ్యోతి):**



ప్రజా సేవలో ముందడుగు సంక్షేమ అభివృద్ధి కోసం నిరంతర ప్రక్రియ కౌన్సిలర్ హేమ దేవేందర్ ముదిరాజ్ అన్నారు. కొత్తూరు మున్సిపాలిటీలోని 6వ వార్డులో హై టెన్షన్ వైర్లు గత కొన్ని సంవత్సరాలుగా ఇండ్ల పై నుండి ఉన్నాయి అని అన్నారు. గతంలో ఏ సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురువలని సూచించారు. ఆ విధంగా షాద్నాగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహాయ సాకారాలతో ఇండ్ల పైన ఉన్న వైర్లను తొలగించారూ. కాలనీ వాసులు ఎమ్మెల్యేకి, కౌన్సిలర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## హనుమాన్ జయంతి వాల్ పోస్టర్ ఆవిష్కరణ



**చేవెళ్ల ఏప్రిల్ 08(ప్రజా జ్యోతి):**

చేవెళ్ళ పట్టణంలో ఈ నెల 12న నిర్వహించనున్న హనుమాన్ జయంతి (వీర హనుమాన్ విజయ యాత్ర) కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్ ను మంగళవారం మండల దళ్ గోరక్ష ప్రముఖ్ మల్లేష్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. మంగళవారం చేవెళ్ల మండల పరిధిలోని ఆలూరు, రేగడి ఘనాపూర్, కిష్టాపూర్, మీర్జాగూడ, కమ్మెట, ధర్మసాగర్, కుమ్మెర, రావులపల్లి, ముడిమ్యాల గ్రామాలల్లో హిందూ సంఘాల నాయకులతో కలిసి ఆవిష్కరించారు. చేవెళ్ళ పట్టణంలో భారీ ఎత్తున నిర్వహించే హనుమాన్ జయంతి వేడుకల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## వనదుర్గ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే యాదయ్య



**చేవెళ్ల ఏప్రిల్ 08(ప్రజా జ్యోతి):**

వన దుర్గ భవాని అమ్మవారిని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య మంగళవారం దర్శించుకున్నారు. ఎమ్మెల్యే యాదయ్య అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కలు చెల్లించుకున్నారు .ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు ఎమ్మెల్యేను ఆశీర్వదించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించాను అన్నారు. ఈ కార్యక్రమంలో మర్పల్లి కృష్ణారెడ్డి, గొడుగు శ్రీనివాస్, సాత ప్రవీణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అటల్ బిహారీ వాజ్పేయి జయంతి ఉత్సవాలు

ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి

రానున్న ఎన్నికలలో బిజెపి బిజెపిదే అధికారం ఈటెల రాజేందర్ రంగా రెడ్డి జిల్లా అధ్యక్ష పదవి బాధ్యత ప్రమాణ స్వీకారోత్సవం చేసిన వానిపల్లి శ్రీనివాసరెడ్డి వనస్థలిపురం ఏరియా హాస్పిటల్ పక్కన శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించుకుని భారీ బైక్ ర్యాలీతో ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి దేవాలయం వద్ద నుండి వనస్థలిపురం రెడ్ ట్యాంక్. గణేష్ టెంపుల్ రైతు బజార్ సుష్మా సిగ్నల్ సహారా రోడ్ చౌరస్తా వరకు భారీ బైక్ ర్యాలీతో ప్రమాణ స్వీకారోత్సవ ర్యాలీని నిర్వహించడం జరిగింది మన్సూరాబాద్ డివిజన్ ఎం ఈ రెడ్డి గార్డెన్స్ లో జరిగిన అటల్ బిహారీ వాజపేయి జయంతి ఉత్సవాలు మరియు రంగారెడ్డి జిల్లా బిజెపి నూతన అధ్యక్ష పదవి బాధ్యతలు స్వీకరిస్తున్న వనిపల్లి. శ్రీనివాస రెడ్డి సభలో అధ్యక్షత వహించిన సామ రంగ రెడ్డి ఈ కార్యక్రమంలో రాజ్యసభ ఎంపీ డాక్టర్. లక్ష్మణ్ గారు, మల్కాజిగిరి పార్లమెంట్ ఎంపీలు ఈటల రాజేందర్ చేవెళ్ల పార్లమెంట్ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ బిజెపి పార్టీ కార్యకర్తలైన నాయకులైన ప్రజల తరపున ఎవరు పోరాడిన పార్టీ కోసం సిద్ధాంతాల కోసం పనిచేస్తారో అలాంటి వారికి పదవులు బాధ్యతలు బిజెపి పార్టీ ఎప్పటికీ వెన్నంటి ఉంటుందని ఈ సందర్భంగా అన్నారు కష్టపడ్డ వారిని గుర్తించడం బిజెపి ఎప్పుడు ఉంటుందని అన్నారు జరిగిన ఎన్నికలలో ప్రజలు రేవంత్ రెడ్డిని గెలిపించలేదు కేసీఆర్ ను మాత్రమే ఓడించారు అని అన్నారు అనతి కాలంలోనే కాంగ్రెస్ పాలన అభాస్ పాలు అయిందని ప్రజల్లో పలుచనయ్యారని అన్నారు కాంగ్రెస్ అంటేనే స్కాములమయం అని అన్నారు రానున్న ఎన్నికలలో తెలంగాణలో బిజెపి జెండా ఎగరవేయడం ఖాయమని అన్నారు నూతన ఇంకా ఎన్నికైన అధ్యక్షులని శుభాకాంక్షలు తెలియజేశారు వాజ్పేయి శ్రద్ధ లేని ఉత్సవాలు వారి మాటలను గుర్తు చేసుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని



చక్కటి నవ సమాజాన్ని నిర్మించాలని ప్రపంచ దేశాలు భారత వైపు చూసే విధంగా ఉండాలని నాయకులు ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు ఏ వి ఎన్ రెడ్డి , మల్కా కొమరయ్య బిజెపి జాతీయ నాయకులకు పేరాల శేఖర్ జీ ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు కాసం వెంకటేశ్వర్లు గారు మరియు గుజ్జుల ప్రేమందర్ రెడ్డి గారు,బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు బొక్కా నరసింహ రెడ్డి ,మాజీ ఎమ్మెల్యే ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ రవికుమార్ యాదవ్ గారు,మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ అసెంబ్లీ కన్వీనర్ కొత్త రవీందర్ గౌడ్ మణిభూషణ్ ,కళ్లెం రవీందర్ రెడ్డి ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, రాష్ట్ర నాయకులు,బీజేపీ కార్పొరేటర్లు కళ్లెం నవజీవన్ రెడ్డి కొప్పుల నరసింహారెడ్డి బద్దం ప్రేమేందర్ మధుసూదన్ రెడ్డి ప్రేమ్ రెడ్డి కార్పొరేటర్లు,డివిజన్ అధ్యక్షులు, మహిళా మోర్చా నాయకులు, యువమోర్చా నాయకులు పార్టీ కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# బాధితునికి బంగారం అప్పగింత



కేశంపేట ఏప్రిల్ 8 (ప్రజా జ్యోతి)

కేశంపేట మండలం సంతాపూర్ గ్రామానికి చెందిన బాధితుడు గుండేటి నరసింహ పోగొట్టుకున్న బంగారాన్ని గుర్తించి అతనికి అందజేసినట్లు సిఐ నరహరి తెలిపారు. బాధితుడు నరసింహ తన విలువైన బంగారు ఆభరణాలు కేశంపేటలోని శారదా గార్డెన్ లో పోగొట్టుకున్నానని పోలీసులకు మంగళవారం ఫిర్యాదు చేశారు. నరసింహ సంచరించిన శారద గార్డెన్లో పోలీసులు సిసి కెమెరాల ను చెక్ చేసి పోగొట్టుకున్న బంగారాన్ని గుర్తించారు. బాధితునికి 2 తులాల బంగారం, బ్రాస్ లైట్ లను బాధితునికి అప్పగించినట్లు తెలిపారు. సీసీ కెమెరాలు చెక్ బంగారాన్ని గుర్తించిన అశోక్ రెడ్డి కానిస్టేబుల్ ను కేశంపేట సీఐ నరహరి, ఎస్ఐ రాజకుమార్ లు అభినందించారు.

# నేషనల్ మార్ట్ ఫెస్టివ్ ధమాకాలో బహుమతుల ప్రదానం



హైదరాబాద్, ఏప్రిల్ 08 (ప్రజా జ్యోతి) :

దేశంలో ప్రముఖ రీటైల్ చైన్ అయిన నేషనల్ మార్ట్(ఇండియా కా హైపర్ మార్ట్) తన కస్టమర్లకు మార్చి 1 నుంచి 31 వరకు నిర్వహించిన ఫెస్టివ్ ధమాకా లక్కీ డ్రాను నగరంలోని 13 స్టోర్లలో ప్రకటించినట్లు నేషనల్ మార్ట్ వ్యవస్థాపకుడు యష్ అగర్వాల్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఇందులో మొత్తం 222 బహుమతులు ప్రదానం చేశామన్నారు. మెగా బహుమతిగా సిద్దిపేటకు చెందిన కె.నిర్మల ఒక కారు గెలుచుకున్నారన్నారు. దీంతో పాటు 13 మందికి డబుల్ డోర్ రిఫ్రిజిరేటర్లు, మరో 13 మందికి ఎయిర్ కూలర్లు, 195 మందికి డిన్నర్ సెట్లు అందజేశామన్నారు.

# పోషణా లోప నిర్మూలనకే పోషణా పక్షోత్సవాలు

- ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ వినీతాదేవి
- పోషకాహారంపై గర్భిణులకు, బాలింతలకు అవగాహన

యాచారం, ఏప్రిల్ 08 (ప్రజాజ్యోతి):

గర్భిణీలు, బాలింత తల్లులు తీసుకోవాల్సిన పోషక ఆహారం, పోషక విలువల ఆవశ్యకత పట్ల అధికారులు గర్భిణీలకు బాలింతలకు వివరించారు. ఈ నెల 8 నుంచి 22 వరకు కొనసాగనున్న పోషణ పక్షోత్సవ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రం -1లో ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ ఆధ్వర్యంలో గర్భిణీలకు, బాలింత తల్లులకు పోషకాహార విలువలపై అవగాహన కల్పించారు. పాల్గొన్న సీడీపీఓ వినీతాదేవి మాట్లాడారు. గర్భ నిర్ధారణ అయిన వెంటనే తల్లి గర్భంలో ఉన్న శిశువు మొదలు ప్రసవానంతరం శిశువు రెండేళ్ల వయసు వరకు తీసుకోవలసిన జాగ్రత్తలతో పాటు తీసుకోవలసిన పౌష్టికాహారం పై అవగాహన కల్పించారు. వేళకు కచ్చితంగా నాణ్యమైన ఆహారం తీసుకోవాలని పాలు, కూరగాయలు, ఆకుకూరలు, పప్పు దినుసులు అవసరమైన అధిక మోతాదులో క్రమం తప్పకుండా తీసు



కోవాలని సూచించారు. సరైన పోషక విలువలతో కూడిన పౌష్టికాహారం తీసుకోవడం వల్లే తల్లి శిశువులు జాగ్రత్తగా ఉంటారని అన్నారు. గర్భిణీల్లో, బాలింతల్లో పోషణ లోపం నిర్మూలించ డమే పోషణ పక్షోత్సవ వారోత్సవాల ముఖ్య ఉద్దేశమని అన్నారు. అనంతరం వారందరిచే ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎంపీడీవో నరేందర్ రెడ్డి, సూపర్వైజర్ అరుణ,అంగన్వాడీ సిబ్బంది, ఆశా వర్కర్లు, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి పేద ప్రజలకు ఆర్థిక భరోసా

- మాజీ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్

మర్కుక్,మార్చి8(ప్రజాజ్యోతి )

రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో ఉన్న ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రాష్ట్ర ప్రజలకు అందించే డబ్బులు వారికి ఆర్థిక భరోసా కలిగిస్తుందని మర్కుక్ మాజీ సర్పంచ్ అచ్చం గారి భాస్కర్ అన్నారు. మండల కేంద్రానికి చెందిన చింతకాయల దివ్య కు సీఎం సహాయ నిధి నుండి 60 వేల రూపాయలు మంజూరు కావడంతో మంగళ వారం గ్రామ తాజా మాజీ సర్పంచ్ భాస్కర్ బీఆర్ఎస్ నాయకులతో కలిసి లబ్ధిదారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్య క్రమంలో బీఆర్ఎస్ నాయకులు సుధాకర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, బాపురెడ్డి, సతీష్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## రాంగోపాల్ పేట్ డివిజన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా శీలం జయ ముదిరాజ్ నియామకం

- పుస్తకాల కవిత నుండి నియామక పత్రాం అందుకుంటున్న శీలం జయ ముదిరాజ్

సికింద్రాబాద్/కంటోన్మెంట్. 8. (ప్రజా జ్యోతి)

రాంగోపాల్ పేట్ డివిజన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా శీలం జయ ముదిరాజ్ నియామకం జరిగింది. ఈ మేరకు రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సునీత రావు ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షురాలు పుస్తకాల కవిత నుండి నియామక పత్రాన్ని అందుకున్నారు. అనంతరం సనత్నగర్ నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ కోట నీలిమను మర్యాద పూర్వకంగా కలిసి తన నియామక పత్రాన్ని చూపి ఆమె ఆశీసులు తీసుకున్నారు. ఈ సందర్భంగా శీలం జయ ముదిరాజ్ మాట్లాడుతూ... తాను 2002లో కాం గ్రెస్ పార్టీలో చేరి గ్రేటర్ హైదరాబాద్ మహిళా కాంగ్రెస్ సంయుక్త కార్యదర్శిగా పనిచేసానని, నాటి నుండి నేటి వరకు కాంగ్రెస్ పార్టీని వీడకుండా పార్టీ వెంటే ఉన్నానన్నారు. తనపై నమ్మకంతో సునీత రావు, పుస్తకాల కవిత. ఈ భాధ్యతను అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. అందరినీ కలుపుకుని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ప్రతి ఒక్క ఇం టికి చేరేలాగా పనిచేస్తానని మాట ఇస్తున్నాని పేర్కొన్నారు.



# వంట గ్యాస్ ధరలు పెంచి పేద, మధ్యతరగతి ప్రజలపై భారం వేయొద్దు

- పెంచిన గ్యాస్ సిలిండర్, పెట్రోల్ డీజిల్ ధరలను తగ్గించాలి..
- మోడీ ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలు మానుకోవాలి
- సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు

సంగారెడ్డి, ఏప్రిల్ 8, ప్రజాజ్యోతి న్యూస్ ప్రతినిధి :-



వంట గ్యాస్ ధరలు పెంచి పేద, మధ్యతరగతి ప్రజలపై భారం వేయొద్దనీ, అంతర్జాతీయ మార్కెట్లో క్రూడాయిల్ ధరలు తగ్గినందున వినియోగ దారులకు గ్యాస్ సిలెండర్ ధరలకు తగ్గించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు డిమాండ్ చేశారు. ఈరోజు సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈరోజు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో నిరసన చేయడం జరిగింది. ఈ సందర్భంగా జయరాజు మాట్లాడుతూ కానీ కేంద్ర బీజేపీ ప్రభుత్వం వంటగ్యాస్ సిలెండర్ పై 50రూపాయలు పెంచడం దారుణమన్నారు. ఈ పెంపు వల్ల దీనివల్ల ఉజ్వల పథకం లబ్దిదారులు, సాధారణ వినియోగదారులతో పాటు, మహాలక్ష్మి స్కీం అమలు చేస్తున్న తెలంగాణ ప్రభుత్వంపై కూడా పెద్ద భారం పడుతుందనీ తెలిపారు. నిత్యావసర సరుకుల ధరలపై నియంత్రణ తెస్తామని చెప్పిన కేంద్ర బీజేపీ ప్రభుత్వం, అన్ని రకాల సరుకులు, వస్తువుల ధరలను విపరీతంగా పెంచిందనీ అన్నారు. అధికారంలోకి వచ్చినప్పటి నుండి గ్యాస్ సిలిండర్ ధరలు 130.57 శాతం పెంచడంతో పాటు, సబ్సిడీని కూడా తగ్గించుకుంటూ వచ్చిందని అన్నారు. కార్పోరేట్ కంపెనీలకు లక్షల కోట్లు రాయితీలిస్తూ, రాష్ట్రంలోని వినియోగదారులపై సంవత్సరానికి 100 కోట్ల భారం మోపుతున్నదనీ విమర్శించారు. పెంచిన వంటగ్యాస్ ధరలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మానిక్, జిల్లా కమిటీ సభ్యులు రేవంత్, కృష్ణ, నాయకులు అశోక్, బాలరాజ్, మహేష్, రాజయ్య, దత్తు, సాయిలు, సుజాత తది తరులు పాల్గొన్నారు.

# కోర్టు ఆర్డర్ ను ధిక్కరించి అధికారుల ఇష్టారాజ్యం

- కో ఆపరేటివ్ డైరెక్టర్ మక్కపల్లి స్వరూప శ్రీనివాస్
- భూములకు కంచె వేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం
- రైతుల పేర్లు ఆన్లైన్లో నమోదు చేయాలని డిమాండ్

యాచారం, ఏప్రిల్ 08 (ప్రజాజ్యోతి):



ఫార్మాసిటి భూ బాధిత రైతులకు సంపూర్ణ మద్దతు ఇస్తామని రైతులు భూముల విషయంలో కొనసాగించే పోరాటాల్లో ప్రత్యక్షంగా పాల్గొనడానికి సిద్ధంగా ఉన్నామని మేడిపల్లి కోఆపరేటివ్ డైరెక్టర్ మక్కపల్లి స్వరూప శ్రీనివాస్ అన్నారు. మంగళవారం డైరెక్టర్ యాచారంలో మాట్లాడారు. ఫార్మాసిటీ భూసేకరణలో భూ బాధిత రైతులకు బారి నష్టం వాటిల్లిందని భూములు ఇవ్వకున్నా పోలీసు బలగాల మోహరింపుతో రెవెన్యూ అధికార యంత్రాంగం రైతులను భయభ్రాంతులకు గురిచేసి భూములకు ఫెన్సింగ్ వేయడాన్ని రైతుల పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. దాదాపు 2,200 ఎకరాల భూములలో ఎలాంటి పనులు చేయవద్దని హైకోర్టు ఆర్డర్ ఉన్న ఆర్డర్ ను ధిక్కరించి ఆధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తు్న్నారని పేర్కొన్నారు. భూములు కోల్పోయిన వారికి 121గజాల ఇంటి స్థలం వేంటనే పంపిణీ చేయాలని భూములు ఇచ్చిన రైతుల కుటుంబాలకు ఇంటికో ఉద్యోగం, ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఫార్మాసిటీ రైతుల భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించడంతో పాటు రైతుల పేర్లు ఆన్లైన్ నమోదు చేయాలని కోరారు. పట్టా హక్కులు కలిగి ఉన్న రైతులకు పరిహారం చెల్లించాలని పేర్కొన్నా రు. వ్యవసాయ భూముల్లో కాలుష్యాన్ని ఉత్పన్నం చేసే పరిశ్రమలు వద్దని యువతకు ఉపాధి కల్పించే పరిశ్రమల ఏర్పాటు పట్ల ప్రభుత్వం పునరాలోచించాలని డిమాండ్ చేశారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు రైతులకు వరం

రాయపోల్ ఎప్రిల్ 08 ప్రజా జ్యోతి



యాసంగిలో రైతులు వారి సాగుచేసిన పంటలకు సరైన గిట్టుబాటు ధర కల్పించేందుకు దౌల్తాబాద్ సొసైటీ ద్వారా దొమ్మాట లో కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని సహకార సంఘం కార్యదర్శి మల్లేశం. గ్రామ మాజీ సర్పంచ్ పూజిత వెంకటరెడ్డి. సహకార సంఘం డైరెక్టర్ పంజాల మల్లేశం గౌడ్. తదితరు కలిసి తరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పండించిన పరిధాన్యాన్ని నేరుగా ఐకెపి కొనుగోలు కేంద్రాలకు తరలించి గిట్టుబాటు ధర పొందాలని వారు పేర్కొన్నారు. దళాలను ఆశ్రయించి రైతులు మోసపోవద్దని ప్రభుత్వం గ్రామ గ్రామాన ఐకెపి సెంటర్ల ద్వారా కోనుగొలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని వారు గుర్తు చేశారు. మొదటి దశ వేసిన వరి కోతలు కోతదశకు వచయని రైతులు వెంటనే వరి కొనుగోలు కేంద్రాలకు తరలించాలని పేర్కొన్నారు. సన్నరకం వడ్లకు ప్రభుత్వం రూ 500 బోనస్ ఇస్తుందని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు షబ్బీర్. కనుకయ్య. స్వామి. గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి కాసిం. బొర్రోళ్ళ స్వామి. ఈరన్న గారి శంకర్. రాజు. రాములు. శ్రీనివాస్ రెడ్డి. నర్రా ఎల్లయ్య. గొల్ల మహేష్. కరుణాకర్. మల్లేశం. బుధయ్య. స్వామి. మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన గ్యాస్ ధరను తగ్గించాలి

నంగునూరు (ప్రజా జ్యోతి )



కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని పేదల మీద భారం మోపే పద్ధతిని మాను కోవాలని సిపిఎం సిద్దిపేట జిల్లా కమిటీ సభ్యులు దాసరి ప్రశాంత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల వల్ల ప్రజలు అనేక ఇబ్బందులతో కుటుంబాలు పోషించుకోలేక ఇబ్బంది ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. ఈ తరుణంలో కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ పైన 50 రూపాయలు పెంచడం దుర్మార్గమైన చర్య అని తెలిపారు. పెంచిన ధరలను వెంటనే ఉపసంహరించుకుని పేదలపై భారాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి వంట గ్యాస్ పై సబ్సిడీని అన్ని కుటుంబాలకు వర్తింప చేయడం లేదని అన్నారు. సబ్సిడీని పేదలందరికీ వర్తించే విధంగా చర్యలు తీసుకొని కేంద్ర ప్రభుత్వం పెంచిన ధరలను తగ్గించే విధంగా కేంద్ర ప్రభుత్వంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తీసుకురావాలని కోరారు. రాబోయే రోజుల్లో కేంద్ర ప్రభుత్వం పేదలపై భారం మోపే ప్రజా వ్యతిరేక విధానాల పై సిపిఎం పార్టీ నిర్వహించే పోరాటాల్లో ప్రజలంతా కలిసి రావాలని కోరారు. ప్రజలంతా సంఘటితమై పోరాడాలని పిలుపునిచ్చారు

# ఉపాధి కూలీలు జాగ్రత్తలు పాటించాలి




నంగునూరు( ప్రజా జ్యోతి )

వేసవి కాలం దృష్ట్యా గ్రామీణ ఉపాధి హామీ కూలీ పనులను మంగళవారం రోజు వారీగా ఎండల తీవ్రత పెరుగక ముందే ఉదయాన్నే కూలీ పనులను పూర్తి చేసేలా తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని ఈజీఎస్ ఇంచార్జీ శ్రీనివాస్ తెలిపారు. నంగునూరు మండలం నర్మెట గ్రామంలో గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు ఈజీఎస్ ఇంచార్జీ ఈసీ శ్రీనివాస్ అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలం ఎండలు విపరీతం అవుతున్న నేపథ్యంలో కూలీలు తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. గ్రామాల్లో చేపడుతున్న ఉపాధి హామీ పనులను ఉదయం పది గంటల సమయం లోపే పూర్తి చేసుకునేలా చర్యలు చేపట్టడం జరుగుతుందని చెప్పారు. ఉపాధి కూలీలకు కనీస కూలీ మూడు వందల రూపాయల వరకు అందించడం జరుగుతుందని, అందుకు నిర్దేశించిన కొలత ప్రకారం పనులు చేసిన వారికి మూడు వందల రూపాయల కూలీ డబ్బులు అందుతాయని తెలియజేశారు. ఉపాధి పనులు చేసే సమయంలో కూలీలు వ్యక్తిగత జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ పుర రత్నం, ఉపాధి హామీ కూలీలు నర్సింలు, శంకరయ్య, రమాదేవి, లలిత, పద్మ, మంజూల, లక్ష్మి తో పాటు పలువురు కూలీలు పాల్గొన్నారు

# రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత

తొగుట ఏప్రిల్ 08( ప్రజా జ్యోతి):

అఖిల భారతీయ కాంగ్రెస్ కమిటీ ప్రతిష్టమాత్మకంగా నిర్వహిస్తున్న జై బాపు జై భీమ్ జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ అభియాన్ పాదయాత్ర నేడు నేడు తొగుట మండలంలోని బంజరుపల్లి నుండి లింగాపూర్ మీదుగా వెంకట్రావుపేటకు చేరుకుంది. బంజేరుపల్లి లింగాపూర్ వెంకట్రావుపేట్‌లో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బిజెపి ఆర్ఎస్ఎస్ రాజ్యాంగాన్ని తొలగించే ప్రయత్నం చేస్తు, రాజ్యాంగబద్ధ సంస్థలను నిర్వీర్యం చేస్తూ, ప్రజాస్వామ్య విలువలను, ప్రజల హక్కులను కాలరాస్తున్న తరుణంలో కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగ పరిరక్షణ కట్టుబడి ఉందని బీజేపీ ఆర్ఎస్ఎస్ కుట్రలను సాగనివ్వమని అన్నారు.గాంధీ ,అంబేద్కర్ లు నింపిన స్ఫూర్తి తో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని అన్నారు. కార్యక్రమంలో సమాన్వయ కో ఆర్డినేటర్. అనంతుల శ్రీనివాస్, ఎంపీపీ గాంధారి లత నరేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు అక్కం స్వామి, మండల పార్టీ ఉపాధ్యక్షులు బెజ్జనబోయిన అనిల్, సెల్ అధ్యక్షులు కృష్ణ ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు ప్రవీణ్, మాజీ ఎంపీపీ గంట రవీందర్, సీనియర్ నాయకులు కొంగరి నర్సిములు,



ఎన్నం భూపాల్ రెడ్డి,మహిపాల్ రెడ్డి, భూపాల్ రెడ్డి, భూర్రా నర్సిములు, ఆయా గ్రామాల గ్రామ పార్టీ అధ్యక్షులు భాస్కర్, కనకయ్య, ఓలపు సత్యనారాయణ, రాజు, ఎన్నం కొండల్ రెడ్డి, భారత్, భాషిర్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు పంది రాజు, వద్దే కిష్టయ్య, మహమ్మద్ షఫీ, బాలకృష్ణ, స్వామి చరణ్, నాయకులు జీడిపల్లి స్వామి,సంతోష్, స్వామి, గంగి నరేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు సాజిద్, భాను, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# పల్లె పల్లెకు కాంగ్రెస్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర

- జై బాపు జై భీమ్ జై సంవిధాన్ మండల కో ఆర్డినేటర్ ఆనంతుల శ్రీనివాస్
- తొగుట మండలంలో కొనసాగిన రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర


తొగుట ఏప్రిల్ 08( ప్రజా జ్యోతి ).

రాజ్యాంగ పరిరక్షణ కోసం పల్లె పల్లెకు కాంగ్రెస్, రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర చేపట్టిందని జై బాపు జై భీమ్ జై సంవిధాన్ మండల కో ఆర్డినేటర్ ఆనంతుల శ్రీనివాస్ తెలిపారు. అఖిల భారతీయ కాంగ్రెస్ కమిటీ ప్రతిష్టమాత్మకంగా నిర్వహిస్తున్న జై బాపు జై భీమ్ జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ అభియాన్ పాదయాత్ర మంగళవారం తొగుట మండలంలోని ఎల్ బంజేరుపల్లి నుండి లింగాపూర్ మీదుగా వెంకట్రావుపేటకు చేరుకుని, ఆయా గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి, ఆర్ఎస్ఎస్ రాజ్యాంగాన్ని తొలగించే ప్రయత్నం చేస్తూ, రాజ్యాంగబద్ధ సంస్థలను నిర్వీర్యం చేయడానికి, ప్రజాస్వామ్య విలువలను, ప్రజల హక్కులను కాలరాస్తున్న తరుణంలో కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగ పరిరక్షణ కట్టుబడి ఉందని బీజేపీ ఆర్ఎస్ఎస్ కుట్రలను కొనసాగనివ్వమని హెచ్చరించారు. గాంధీ ,అంబేద్కర్ లు నింపిన స్ఫూర్తి తో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ పార్టీ పని



చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గాంధారి లత నరేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు అక్కం స్వామి, మండల పార్టీ ఉపాధ్యక్షులు బెజ్జనబోయిన అనిల్, ఎస్సీ సెల్ అధ్యక్షులు కృష్ణ, ఎన్ఎస్ యుఐ మండల అధ్యక్షులు ప్రవీణ్, మాజీ ఎంపీపీ గంట రవీందర్, సీనియర్ నాయకులు కొంగరి నర్సిములు, ఎన్నం భూపాల్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, భూపాల్ రెడ్డి, భూర్రా నర్సిములు, ఆయా గ్రామాల గ్రామ పార్టీ అధ్యక్షులు భాస్కర్, కనకయ్య, ఓలపు సత్యనారాయణ, రాజు, ఎన్నం కొండల్ రెడ్డి, భరత్, భాషిర్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు పంది రాజు, వద్దే కిష్టయ్య, మహమ్మద్ షఫీ, బాలకృష్ణ, స్వామి చరణ్, నాయకులు జీడిపల్లి స్వామి,సంతోష్, స్వామి, గంగి నరేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు సాజిద్, భాను, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## మినీ వాటర్ ట్యాంక్ ను ప్రారంభించిన రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యులు కేవీయన్ రెడ్డి



( ప్రజా జ్యోతి) వంగూర్ ఏప్రిల్ 8

నాగర్ కర్నూల్ జిల్లా వంగూరు మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాల మరియు ప్రాథమిక పాఠశాల ఆవరణలో వంగూరు మాజీ సర్పంచ్ వేేపల్లి నరసింహారావు మాజీ సర్పంచ్ వేేపల్లి లక్ష్మమ్మ జ్ఞాపకార్థంగా కుమారులు, లక్ష రూపాయలతో నిర్మించిన మినీ వాటర్ ట్యాంక్ ను మంగళవారం రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యులు కెవిన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వేేపల్లి నరసింహారావు లక్ష్మమ్మ కుమారుడైన మాజీ సర్పంచ్ గణేష్ రావు సతీమణి దీప లను శాలువాతో



రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యులు కె.వి.న్ రెడ్డి ,ఎంపీడీవో బ్రహ్మచారి, ఎంఈఓ మురళి మనోహర్ ఆచారి, ఆ పాఠశాల ప్రధానోపా ధ్యాయులు సుదర్శన్ రెడ్డి, దీపలు ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పండిత్, భాస్కరరావు, అక్కి ఎల్లా గౌడ్, యాదగిరిరావు, డిండి బాలస్వామి, రాజా రంగారావు, శివరాములు ,హరినాథ్, మంద రాజేందర్ రెడ్డి, హమీద్, మురళి, వెంకటస్వామి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట సందర్భంగా అన్నదానం నిర్వహించిన పిఎసిఎస్ వైస్ చైర్మన్ పాల రవీందర్ గౌడ్ దంపతులు

రాయపోల్ ఏప్రిల్ 08 ప్రజా జ్యోతి



రాయపోల్ మండలం మంతూర్ గ్రామంలో శ్రీ పోచమ్మ తల్లి నూతన విగ్రహ ప్రతిష్ట మహోత్సవం సందర్భంగా వేద పండితులతో అంగరంగ వైభవంగా మంగళవారం వేద మంత్రోత్సవాలతో హోమ కార్యక్రమాన్ని నిర్వహించగా దాదాపు 60 మంది జంటలు పాల్గొన్నారు. బుధవారం ఉదయం తొమ్మిది గంటలకు విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఉంటుందని అన్నారు అనంతరం పిఎసిఎస్ వైస్ చైర్మన్ పాల రవీందర్ గౌడ్ దంపతులు మరియు సిద్ధంకి ప్రభాకర్ రెడ్డి ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ప్రతి సంవత్సరం టెంపుల్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని అన్నారు అంతా కలిసిమెలిసి పండుగను సంతోషంగా జరుపుకోవాలని పి ఎస్ సి ఎస్ వైస్ చైర్మన్ పాల రవీందర్ గౌడ్ అన్నారు ఈ సందర్భంగా ఆలయ కమిటీ సిబ్బంది మాట్లాడుతూ గ్రామ దేవత అయిన శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లి అనుగ్రహం, ఆశీర్వాదం గ్రామ ప్రజల మీద ఉండాలని మొక్కులు చెల్లించుకున్నారు. పాడిపంటలు, అష్ట ఐశ్వర్యాలతో అమ్మవారి అనుగ్రహం ఉండాలని వేడుకున్నారు. పిఎసిఎస్ వైస్ చైర్మన్ పాల రవీందర్ దంపతులు, సిద్ధంకి ప్రభాకర్ రెడ్డి అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో భక్తులకు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## అంతకపేట పాఠశాలకు సౌండ్ బాక్స్ బహుకరణ





హుస్నాబాద్, ఏప్రిల్ 08 (ప్రజా జ్యోతి):

మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల అంతకపేట ప్రధానోపాధ్యాయులు బానోతు మోహన్ నాయక్ పాఠశాలకు సౌండ్ బాక్స్ కావాలని ఫినిక్స్ ఫౌండేషన్ అనుమాండ్ల రాజకుమార్ ను కోరగా వెంటనే స్పందించి సుమారు 20వేలు వెచ్చించి 50 వాట్స్ సౌండ్ బాక్స్‌ను అందజేసినట్లు తెలిపారు. పాఠశాలలో క్విజ్ పోటీలతో పాటు పలు కార్యక్రమాల నిర్వహణకు ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. 1999-2000 బ్యాచ్ పూర్వ విద్యార్థులు 7500 విలువ కలిగిన బీరువాను పాఠశాలకు బహుకరించినట్లు వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాల బలోపేతంకు ప్రతి ఒక్కరు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గుజ్జుల కిరణ్ కుమార్, పాఠశాల ఉపాధ్యాయ బృందం వినీత, రమాదేవి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ రేణుక, గ్రామస్తులు సంజీవరెడ్డి, శ్రీనివాస్, రాజు, రేణుక, రాజేష్, పాఠశాల స్కావెంజర్ పద్మ తదితరులు పాల్గొన్నారు.

# మార్క్ శంకర్ త్వరగా కోలుకోవాలని ప్రత్యేక పూజలు

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,ఏప్రిల్ 08 (ప్రజా జ్యోతి):

మంగళవారం ఉదయం సింగపూర్ లోని టమాటో కుకింగ్ స్కూల్లో జరిగిన అగ్ని ప్రమాదంలో జనసేన పార్టీ అధినేత ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కుమారుడు మార్క్ శంకర్ కు చేతులకు, కాళ్లకు గాయాలు ఊపిరితిత్తుల్లోకి పొగ వెళ్ళడంతో అస్వస్థత గురైనట్లు తెలియడంతో జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ఆందోళనకు గురయ్యారు. దీంతో సమ్మర్ క్యాంపులో జరిగిన అగ్ని ప్రమాదంలో గాయపడిన తమ అధినేత కుమారుడు మార్క్ శంకర్ త్వరగా కోలుకోవాలని నారాయణపేట జిల్లా మఖ్తల్ మండల కేంద్రం లోని శ్రీ పడమటి ఆంజనేయ స్వామి దేవాలయంలో జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ మణికంఠ గౌడ్ ఆధ్వర్యంలో ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మణికంఠ



గౌడ్ మాట్లాడుతూ మార్క్ శంకర్, త్వరగా కోలుకోవాలని శ్రీ పడమటి ఆంజనేయ స్వామి ఆశీస్సులు వారిపై ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మోహన్, దండు గౌడి బాల్ రెడ్డి, గోవింద్, రవి కుమార్ రెడ్డి, అశోక్ కుమార్ రెడ్డి, పరశురాం తదితరులు పాల్గొన్నారు.

# టన్నెల్లో కొనసాగుతున్న సహాయక చర్యలు మట్టి తవ్వకాలకు అనుగుణంగా వెంటిలేషన్ కొనసాగింపు



- సొరంగంలోని ఊట నీటిని పంపుల ద్వారా బయటకు పంపింగ్
- టన్నెల్ ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటి

నాగర్ కర్నూల్ ఏప్రిల్ 8 (ప్రజాజ్యోతి ప్రతినిధి)

నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం దోమలపెంట గ్రామంలో గల ఎస్ ఎల్ బి సి, సొరంగ ప్రమాద ప్రదేశంలో చిక్కుకున్న వారి ఆచూకీ తెలుసుకునేందుకు, 46 రోజులుగా సహాయక చర్యలను కొనసాగిస్తున్నట్లు టన్నెల్ ప్రత్యేక అధికారి శివ శంకర్ లో తేటి తెలిపారు. మంగళవారం ఎస్ ఎల్ బి సి, టన్నెల్ ఇన్లెట్ 1 వద్ద సహాయక బృందాల ఉన్నతాధికారులతో కలిసి సహాయక చర్యల ను పర్యవేక్షించారు. ఎస్ఎల్బి సి, టన్నెల్ పల కొనసాగుతున్న సహాయక చర్యల గురించి ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటి వివరిస్తూ ప్రమాద ప్రదేశంలో ఎలాంటి చర్యలు చేపట్టకుండా, మిగిలిన ప్రదేశ మంతా



సహాయక చర్యలు చేపడుతున్నట్లు, మట్టి తవ్వకాలు చేపడుతూ, ఐదు ఎస్కావేటర్ల సహాయంతో కన్వేయర్ బెల్ట్ ద్వారా మట్టినీ బయట కు తరలిస్తున్నట్లు. మట్టి తవ్వకాలకు అడ్డంకిగా ఉన్న టీబీఎం స్టీల్ భాగాలను దక్షిణ మధ్య రైల్వేకు చెందిన సహాయక బృందాలు నిరంతరం కత్తిరిస్తూ, లోకో ట్రైన్ ద్వారా బయటికి తరలిస్తున్నట్లు తెలిపారు. సొరంగం లోపల నిరంతరాయంగా వస్తున్న ఊట నీటిని అత్యధిక సామర్థ్యం గల పంపుల ద్వారా బయటికి పంపింగ్ చేపడుతూ సహాయక చర్యలు వేగవంతం చేస్తున్నట్లు వివరించారు. మట్టి తవ్వకాలకు అను గుణంగావెంటిలేషన్ ప్రక్రియను ముందుకు కొనసాగిస్తున్నట్లు, సహాయక సిబ్బంది కి అవసరమైన అన్ని రకాల సహాయ సామాగ్రిని అందుబాటులో ఉండేలా చర్యలు చేపడుతున్నట్లు తెలియజేశారు. ఈ సమావేశంలో, ఆర్మీ అధికారులు, జేపీ కంపెనీ సీనియర్ ప్రాజెక్టు ఇంజనీర్ సంజయ్ కుమార్ సింగ్, ఎన్ డి ఆర్ ఎఫ్ అధికారి గిరిధర్ రెడ్డి, సింగరేణి మైన్స్ రెస్క్యూ అధికారులు, హైడ్రా అధికారి, దక్షిణ మధ్య రైల్వే అధికారి తదితరులు పాల్గొన్నారు.

# నేడు తీగలపల్లి లో సత్యసాయి జ్యోతిర్మయి కార్యక్రమం

నాగర్ కర్నూల్, ఏప్రిల్ 8 ప్రజా జ్యోతి

భగవాన్ శ్రీ సత్య సాయి బాబా శత జయంతి ఉత్సవాలలో భాగంగా నాగర్ కర్నూల్ సత్యసాయి సేవా సమితి వారి ఆధ్వర్యంలో కోడేర్ మండల పరిధిలోని తీగలపల్లి గ్రామంలో పలు ఇండ్లలో ప్రత్యేకంగా బుధవారం నాడు సాయంత్రం ఐదుగంటలకు ఇంటింటి జ్యోతిర్మయి దీపోత్సవం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సత్యసాయి సేవా సమితి కన్వీనర్ హకీం విశ్వప్రసాద్ తెలిపారు. వివిధ ప్రాంతాల నుండి వస్తున్న సత్యసాయి భక్తులచే ప్రత్యేకంగా సామూహిక భజన వీరన్న గారింట్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం బావాయిపల్లి, జనంపల్లి అనంతపురం గ్రామాలలోని సాయి భక్తుల ఇండ్లలో ఇంటింటి జ్యోతిర్మి దిపోత్సవం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.కావున ఈప్రాంత సాయి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపాకు పాత్రులు కాగలరనికోరారు.వివరాలకు 9441303182 లో సంప్రదించాలన్నారు.

# హనుమాన్ శోభాయాత్రను విజయవంతం చేయాలి

- రాష్ట్ర గో రక్ష దళ్ సభ్యుడు గొంగుపల్లి రాఘవేందర్

చేవెళ్ల ఏప్రిల్ 08(ప్రజా జ్యోతి):

హనుమాన్ జయంతి సందర్భంగా చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో ఏప్రిల్ 12న నిర్వహించే హనుమాన్ శోభయాత్రను విజయవంతం చేయాలని రాష్ట్ర గోరక్ష దళ్ సభ్యుడు గొంగుపల్లి రాఘవేందర్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం ప్రకటన విడుదల చేశారు. హిందూ బంధువులంతా సంకటితమై హనుమన్ విజయ యాత్ర సందర్భంగా హిందూ శక్తి చాటాలన్నారు. హిందువుల పట్ల జరుగుతున్న అరాచకాలపై ఆయన విచారణ వ్యక్తం చేశారు. అందుకు హిందువుల సత్తా చాటేందుకు ఈనెల 12న విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ ఆధ్వర్యంలో చేవెళ్ల నగరంలో జరిగే శోభాయాత్రలో రాజకీయ పార్టీలకు అతీతంగా హిందువులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



# స్వయం ఉపాధి కల్పించే కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

- జిల్లా సెట్విన్ సమన్వయకర్త అమీనా భాను

హుస్నాబాద్, ఏప్రిల్ 08 (ప్రజా జ్యోతి):



హుస్నాబాద్ పట్టణంలోని సెట్విన్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ మల్లె చెట్టు చౌరస్తా మున్సిపల్ కాంప్లెక్స్ లో స్వయం ఉపాధి కల్పించే వివిధ కోర్సులకు దరఖాస్తు చేసుకోవాలని యువజన శాఖ జిల్లా సమన్వ యకర్త అమీనాభాను మంగళ వారం వెల్లడించారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు కోర్సులు నిర్వహించ బడతాయని తెలిపారు. టైలరింగ్, ఫ్యాషన్ డిజైనింగ్, మగ్గం వర్క్, ఫో ట్రిక్ పెయింటింగ్, స్పోకెన్ ఇంగ్లీష్, ప్రైమరీ టీచర్ ట్రైనింగ్, మెహందీ,బ్యూటీషియన్, కంప్యూటర్, ఎలక్ట్రికల్ కోర్స్, రిఫ్రిజిరేటర్, ఎయిర్ కండిషన్ తదితర కోర్సులలో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మరిన్ని వివరాలకు 9177054525, 9347510156 ఫోన్ నెంబర్లకు సంప్రదించాలని సూచించారు.

# అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా "పోషణ పక్షోత్సవాలు"ప్రారంభం



మల్దకల్ ఏప్రిల్ 08 (ప్రజాజ్యోతి ప్రతినిధి):

పోషణ పక్షోత్సవాలులలో భాగంగా మల్దకల్ ఆరవ అంగన్వాడి కేంద్రం ఎస్సీ కమ్యూనిటీ హాల్ లో ఏర్పాటు చేసిన గర్భిణీ స్త్రీ ల సమావేశం లో పాల్గొని,గర్భిణీ స్త్రీ ఆరోగ్యంపై 1000 రోజుల ప్రాముఖ్యత గురించి గర్భిణుల్లో కచ్చితమైన బరువు పెరుగుదల గురించి మరియు,2 సం.రాల లోపు వయసు గల పిల్లల సంరక్షణ లపై ఆరోగ్య సలహాలు, సూచనలు మరియు పోషకాహార జాగ్రత్తలు పాటించాలని ఆ కాలనీ వాసులకు వివరించారు."పోషణ పక్షం" కార్యక్రమాలను షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలని తెలియ జేశారు. అనంతరం పోషణ ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. తల్లిదండ్రుల సమక్షంలో పిల్లల బరువులు ఎత్తులు తూచడమైనది. ఈ కార్య క్రమంలో మండల ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగరాణి, గ్రామ పంచాయతీ కార్యదర్శి తిరుమలేష్ ,చైల్డ్ లైన్ ప్రకాష్ ,బ్లాక్ కోఆర్డనేటర్ శశికళ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ సురేఖమ్మ, లక్ష్మీ రంగమ్మ, మహేశ్వరమ్మ, నవీన, పుష్ప, సునీత, గర్భిణీ స్త్రీలు,ఏజి గర్ల్స్ తల్లులు, హాజరయ్యారు

# సన్న బియ్యం పంపిణి చేసిన నాయకులు

నర్వ ఏప్రిల్ 08 ప్రజా జ్యోతి :

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం నర్వ మండల పరిధిలోని రాయికోడు,జక్కన్న పల్లి,జంగం రెడ్డిపల్లి,ఉందే కోడు తదితర గ్రామాల్లో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చెన్నయ్య సాగర్,మండల నాయకులు ప్రారంభించారు.రేషన్ కార్డుల లబ్ధిదారులకు సన్న బియ్యాన్ని పంపిణీ చేశారు.మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు నర్వ మండలంలోని పలు గ్రామా ల్లో సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.ఈ కాంగ్రెస్ పార్టీ జిల్లా,మండల,గ్రామ నాయకులు, రేషన్ షాప్ డీలర్లు, రేషన్ కార్డుల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## టీచర్లకు జీతాలు చెల్లించాలని డీఈఓకు వినతి



నాగర్ కర్నూల్, ఏప్రిల్ 8 ప్రజా జ్యోతి

నాగర్ కర్నూలు జిల్లాలో 2008 డీఎస్సీ ద్వారా నియామకమైన విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుల జీతాలను చెల్లించాలని మంగళవారం డీఈవో రమేష్ కుమార్ కు ఎస్టీయు జిల్లా అధ్యక్షుడు మురళి ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మురళి మాట్లాడుతూ ఉపాధ్యాయులకు జీతాలు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వెంటనే జీతాలు చెల్లించాలన్నారు.

## రేషన్ బియ్యాన్ని పట్టుకున్న జిల్లా ఎన్ఫోర్స్మెంట్ అధికారి వేంలా నాయక్




నాగర్ కర్నూల్, ఏప్రిల్ 8 ప్రజా జ్యోతి

కుమ్మెర గ్రామానికి చెందిన వేముల శేఖర్ అనే వ్యక్తి ఆటో లో అక్రమంగా 2 క్వింటాల బియ్యాన్ని తరలిస్తున్నారని సమాచారం తెలుసుకొని నాగర్ కర్నూల్ జిలా కేంద్రం లో రామ్ నగర్ కాలనీ లో సాయత్రం ఆటోని వెంబడించి పట్టుకొని అక్రమంగా తరలిస్తున్న బియ్యాన్ని సీజ్ చేసి స్థానిక రేషన్ షాప్ దగ్గరి కి తరలించారు.ద

## తెనుగు బస్తీ లో మౌలిక సదుపాయాలు కల్పనకు కృషి

**– ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్**

బాలానగర్, ఏప్రిల్ 08 (ప్రజా జ్యోతి) :



ఫతేనగర్ డివిజన్ పరిధిలోగల తెలుగు బస్తీలో నెలకొన్న సమస్యల ను సత్వరమే పరిష్కరిస్తానని స్థానిక కార్పొరేటర్ పండల సతీష్ గౌడ్ అన్నారు. మంగళవారం డివిజన్ పరిధిలో గల తెలుగు బస్తీలో నెలకొన్న స్థానిక సమస్యలపై ఏఈ రాధాకృష్ణ, కార్పొరేటర్ సతీష్ గౌడ్ పర్యటించారు. బస్తీలో ఉన్న రోడ్లు కొంత భాగం దెబ్బ తిన్నడంతో నూతన రోడ్లు వేయిం చాలని, రాత్రి వీలలో వీధిదీపాలు వెలగకపోవడంతో స్థానిక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని వెంటనే ఈ పనులను చేపించాలని కార్పొరేటర్ దృష్టికి స్థానిక ప్రజలు తీసుకొని వచ్చారు. స్పందించిన కార్పొరేటర్ సంబంధిత అధికారులతో మాట్లాడి ఈ సమస్యలను సత్వరమే పరిష్కరిస్తారని స్థానిక ప్రజలకు హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో కంచి స్వామి కంచి పాండు శ్యామ్ గౌడ్, రాము గౌడ్, కోట సురేష్,కోట కమల్, కోట కృష్ణ చైతన్య తదితరులు పాల్గొనారు.

# బషీరాబాద్ మండలంలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ పాదయాత్ర

**– కార్యక్రమం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కలాల్ నరసింహులు గౌడ్**

**– మార్కెట్ కమిటీ చైర్మన్ జి మాధవరెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్**

బషీరాబాద్ ఏప్రిల్ 08 ప్రజా జ్యోతి




బషీరాబాద్ మండలంలో మంగళవారం రోజు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఆదేశాల ప్రకారంగా జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కలాల్ నరసింహులు గౌడ్ ఆధ్వర్యంలో నీళ్లపల్లి ఏకంబి రామలింగేశ్వర దేవాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కలాల్ నర్సింహులు గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ జి మాధవరెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్,వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మణ్ రావ్, మండల యూత్ ప్రెసిడెంట్ సతీష్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించి, ఇట్టి కార్యక్రమం పాదయాత్రతో ఇస్మాయిల్ పూర్, నీళ్లపల్లి, జలాల్ పూర్, మర్పల్లి ,పర్వతపల్లి గ్రామాలలో జై బాపు, జై భీమ్, జై సంవిదన్, జై రాహుల్ గాంధీ, జై సోనియాగాంధీ అంటూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి జిందాబాద్ అంటూ నినాదాలతో పాదయాత్ర చేసుకుంటూ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి, అంబేద్కర్ విగ్రహం ముందు రాజ్యాంగం గురించి ప్రతిజ్ఞ చేయడం జరిగింది,ఈ సందర్భంలో వీరు మాట్లాడుతూ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కలాల్ నరసింహుడు గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, యూత్ ప్రెసిడెంట్ సతీష్, అనిల్ కుమార్ గౌడ్, రాము నాయక్, మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాత రచించినటువంటి రాజ్యాంగాన్ని మారుస్తామంటూ బిజెపి చెప్పడం జరుగుతుంది ఇట్టి విషయంపైనే మండలంలో వారం రోజులపాటు ప్రతి గ్రామంలో తిరుగుతూ ప్రజలకు తెలియజేస్తామని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి రాహుల్ గాంధీ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదానికి పిలుపునిచ్చారని పేర్కొన్నారు. అంబేద్కర్ పై అమిత్ షా వ్యాఖ్యలు దేశ సమాజం క్షమించరానిదని అన్నారు. జై బాపు జై భీమ్, జై సంవిధాన్ గ్రామాలలో క్షేత్రస్థాయిలో బలంగా తీసుకు వెళ్ళవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాయంలో బీసీ కులగలన, ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదించడంతో సామాజిక వర్గానికి ఎంతో ఉపయోగ పడుతుందని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం రచించినందువలన 18 సంవత్సరాల నుండి నా ప్రతి ఒక్కరికి ఓటు హక్కు రావడం జరిగింది అటువంటి హక్కులు కల్పించిన రాజ్యాంగాన్ని మారుస్తామని మాట ఎంతవరకు సమంజసం అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణలో అనేక సంక్షేమ పథకాలు ఏర్పాటు చేయడం జరిగింది మహిళలకు బస్సు ఫ్రీ, ఉచిత విద్యుత్ , రెండు లక్షల రుణమాఫీ, ఇందిరమ్మ ఇండ్లు, సన్న బియ్యం, బడుగు బలహీన వర్గాలకు ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు బాలకృష్ణ డైరెక్టర్ నరేష్, మోహన్, మాజీ ఎంపీటీసీరాజు,శ్రీనివాస్ రెడ్డి, పీకే శ్రీనివాస్, రికార్డ్ టీచర్ నర్సిరెడ్డి, ఖాసిరెడ్డి, నర్సింలు, నరేందర్ , మంజునాథ్ ,వివిధ గ్రామాల నుంచి వచ్చిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలి





**– నిర్మాణాలు వేగవంతంగా ఉండేందుకు లబ్ధిదారులను ప్రోత్సహించాలి...**

**– హౌసింగ్ అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్...**

**– యువత రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగించుకోవాలని**

ప్రజా జ్యోతి రామయంపేట ఏప్రిల్ 8 మెదక్

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ గురువారం కలెక్టర్ క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా రామాయంపేట పరిధిలో దామరచెరువు గ్రామంలో కలెక్టర్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిని పరిశీలించారు., అనంతరం రామాయంపేటలో ఇందిరమ్మ మోడల్ హౌస్‌ను పరిశీలించారు. ఎంపీడీవో కార్యాలయంలో హౌసింగ్ అధికారులతో సమావేశం ఏర్పాటు చేసిన కలెక్టర్, రాజీవ్ యువ వికాసం హెల్ప్ డెస్క్ ను పరిశీలించిన కలెక్టర్ ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా మండలంలో ఎంపిక చేసిన గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల , మోడల్ ఇంటి నిర్మాణ పనులపై ఆరా తీశారు. ఇంటి లోపల డిజైన్, సౌకర్యాలపై అధికారులకు, సిబ్బందికి కీలక సూచనలు చేశారు. పనులను గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఇంటి నిర్మాణంలో నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఇందిరమ్మ మోడల్ హౌసింగ్ పథకం ద్వారా పేదలకు మంచి గృహాలు అందించడమే లక్ష్యమని తెలిపారు. పనుల్లో ఆలస్యం లేకుండా, నాణ్యతతో కూడిన నిర్మాణం జరగాలని అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆయన క్షేత్ర స్థాయిలో పర్యవేక్షిస్తూ లబ్ధిదారులను ప్రోత్సహిస్తున్నామన్నారు. అనంతరం రామాయం పేటలో రాజీవ్ యువ వికాసం పథకం హెల్ప్ డెస్క్‌ను కలెక్టర్ సందర్శించారు. దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు.బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ యువతీ, యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని అమలు చేస్తోందని పేర్కొన్నారు. నిరుద్యోగులు స్వయం ఉపాధి యూనిట్లు నెల కొల్పుకొని, తమ ఆర్థికస్థితిని మెరుగుపరుచుకునేందుకు యువతకు సబ్సిడీ రుణాలు మంజూరు చేస్తుందని యువత రాజీవ్ యువ వికాసం పథకం సద్వినియోగం చేసుకోవాలని లబ్ధి పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ మాణిక్యం, హౌసింగ్ అధికారులు, సంబంధిత రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# బందారం కథలలో తెలంగాణ జీవితం సాహిత్యం మానవ సంబంధాలను మరవద్దు

- సిద్ధారెడ్డి సాహిత్యం రైతు సంతకం
- బందారం కథలు పుస్తకావిష్కరణ సభలో పత్రిక పూర్వ సంపాదకులు కే. శ్రీనివాస్

సిద్దిపేట ప్రజాజ్యోతి





నందిని సిద్ధారెడ్డి కథలలో తెలంగాణ జీవితం ఉన్నదని పత్రిక పూర్వ సంపాదకులు , ప్రముఖ సాహిత్య విమర్శకులు కే. శ్రీనివాస్ అన్నారు . సిద్దిపేట ప్రెస్ క్లబ్లో మంగళవారం సాయంత్రం సిద్ధారెడ్డి " బందారం కథలు" పుస్తకావిష్కరణ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండు దశాబ్దాల నుంచి తెలంగాణ కథ సాహిత్యం వెనుకబడిపోయిందన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి కథలు వస్తే పల్లె బతుకుల గుండె ఆవిష్కరణ అవుతుందన్నారు. సిద్ధారెడ్డి పీడిత పక్షపాతి అన్నారు.సాహిత్యంలో మానవీయ సంబంధాలు ఉండాలని చెప్పారు. ఈ పుస్తకం ద్వారా సాహిత్యచరిత్రలో బందారం గ్రామం నిలబడుతుందన్నారు. పల్లె జీవితాల్లో జీవన వైరుధ్యాలను ఈ పుస్తకము చక్కగా ఆవిష్కరించినట్లు చెప్పారు. ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ మాట్లాడుతూ తెలుగు సాహిత్యానికి వ్యవసాయ జీవితాన్ని సిద్ధారెడ్డి అద్భుతంగా అద్దాడని చెప్పారు. ఆయన సాహిత్యంలో రైతు సంతకం కనిపిస్తుందన్నారు. గ్రామీణ జీవితమే ఆయన బలమని తెలిపారు. తల్లి వేరు బంధారాన్ని ఆయన ఎక్కడ మరువ లేదన్నారు .ఆయన సాహిత్యంలో పల్లె మూలాలు స్పష్టంగా ఉంటాయని తెలిపారు. రచయిత, తెలంగాణ సాహిత్య అకాడమీ తొలి అధ్యక్షుడు నందిని సిద్ధారెడ్డి మాట్లాడుతూ పల్లె జీవితాల తండా తన సాహిత్యానికి దిక్సూచి అని చెప్పారు. సభలో మరసం అధ్యక్షులు రంగాచారి, ప్రముఖ కవులు పొన్నాల బాలయ్య, తైదల అంజయ్య, సిద్దంకి యాదగిరిలు మాట్లాడుతూ సిద్ధారెడ్డి బందారం కథలలో తెలంగాణ చరిత్ర ఇమిడిపోయింది అన్నారు. యువ సాహిత్య కారులకు ఈ పుస్తకం చక్కటి ప్రేరణ అన్నారు. సభలో తెలంగాణ నలుమూలల నుంచి వచ్చిన కవులు, రచయితలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకుడి పై కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకులను వేధిస్తున్నాడని కెపిహెచ్బి పీఎస్‌లో కేసు నమోదు

- మహిళలను గౌరవిస్తాననే కాంగ్రెస్ పార్టీ మహిళలను వేధిస్తున్నారు
- మహిళలను వేధించే వారిని కాంగ్రెస్ పార్టీ నుండి బహిష్కరించాలి

కూకట్ పల్లి, ఏప్రిల్ 08 (ప్రజా జ్యోతి) :



మహిళలను గౌరవిస్తామని మాటలు చెప్పే కాంగ్రెస్ పార్టీ నాయకులు సొంత పార్టీ కార్యకర్తలపైనే అసభ్యంగా మాట్లాడితే వారికి అండగా నిలిచి నాయకుడే కరువైనట్లుగా పరిస్థితులు నెలకొన్నాయి. బాధితుల వివరాల ప్రకారం కాంగ్రెస్ నాయకులు గాదే శివ చౌదరి అనే వ్యక్తి మహిళా కార్యకర్తలను వేధిస్తున్నాడని కెపిహెచ్బి పోలీస్ స్టేషన్ లో కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా వారియర్ పిడికిటి గోపాల్ చౌదరి ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు కాంగ్రెస్ నాయకుడు గాదె శివ చౌదరిపై కెపిహెచ్బి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లుగా సమాచారం. గత కొంతకాలంగా కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకులను కార్యకర్తల పట్ల అసభ్యంగా ప్రవర్తించడం వల్ల పోలీసులకు ఫిర్యాదు చేశారు. అతని వద్ద నుండి ఫోన్ సీజ్ చేసి దర్యాప్తు చేస్తున్నట్లుగా విశ్వసనీయ సమాచారం. ఇతను మహిళల పట్ల ప్రవర్తిస్తున్న ఆగడాలను అరికట్టాలంటే కాంగ్రెస్ పార్టీ నుండి బహిష్కరించాలని, పార్టీ సభ్యత్వాన్ని రద్దు చేయాలని, ఇప్పటికే హై కమాండ్‌కు సమాచారం పంపినట్లుగా బాధితులు తెలుపుతున్నారు. ఇంతేకాక గతంలో బాలాజీ నగర్ లో మహిళ పట్ల అసభ్యంగా ప్రవర్తించినందుకు కాలనీవాసులు ఇల్లు ఖాళీ చేసి పంపించినట్లుగా బాధితులు తెలుపుతున్నారు.

# క్రమం తప్పకుండా కూలీలకు పనులు కల్పించాల్సిందే

- జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు అంజయ్య
- మాల్ లో ఉపాధి హామీ కూలీల సమస్యల పరిశీలన
- కూలీలచే వ్యవసాయ కార్మిక సంఘం సభ్యత్వ నమోదు

యాచారం, ఏప్రిల్ 08 (ప్రజాజ్యోతి):



మాల్ లో ఉపాధి హామీ కూలీలు నిర్వహిస్తున్న పనులతో పాటు వారి సమస్యల్ని జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు పి అంజయ్య అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఏప్రిల్ -1 నుంచి కొత్తగా ఉపాధి హామీ పనులు ప్రారంభం కావాల్సి ఉండగా మండలంలో ఎక్కడ కూడా పనులు ప్రారంభం కాలేదని అన్నారు. పనులు ప్రారంభం కాకపోవడంతో తద్వారా కూలీలు తమ పని దినాలు కోల్పోయే పరిస్థితి ఉందన్నారు. కూలీలకు వంద రోజులు పనులు కల్పించాల్సి ఉండగా పనులు కల్పనలో జాప్యం వహిస్తున్నారని పేర్కొ న్నారు. మాల్‌లో వారం రోజులు కొందరికి మరో వారం రోజులు ఇంకొందరికి వాయిదాల పద్ధతుల్లో పనులు కల్పిస్తున్నారని ఈ క్రమంలో కూలీలు పనులు కోల్పోయే అవకాశం ఉందని అన్నారు. కూలీలకు వాయిదా పద్ధతిలో కాకుండా దరఖాస్తు చేసుకున్నా కూలీలందరికీ క్రమం తప్పకుండా పనులు కల్పించాలని కోరారు. రెన్నెల్లుగా కూలీలకు బిల్లులు రావడంలేదని పెండింగ్ బిల్లులు చెల్లించాలని అన్నారు. క్రమం తప్ప కుండా కూలీలకు పేస్లిప్పులు ఇవ్వడంతో పాటు పని ప్రదేశంలో వసతు ల కల్పన ఇతర అన్ని సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం కూలీలచే సంఘ సభ్యత్వ నమోదు చేయించారు.

# తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ ను మర్యాదపూర్వకంగా కలిసిన శేరి సతీష్ రెడ్డి



కూకట్ పల్లి, ఏప్రిల్ 08 (ప్రజా జ్యోతి) :

కూకట్ పల్లి నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి మంగళవారం తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు ఆయన ప్రజాసేవలో స్పీకర్ పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మేకల మైఖేల్, ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, అధ్యక్షులు డా. రఘు నాథ్ బాబు అరిగేలా పాల్గొన్నారు. నేతల మధ్య స్నేహపూర్వక వాతావరణంలో జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర రాజకీయ పరిణామాలు, ప్రజా సమస్యలు, సామాజిక సేవా కార్యక్రమాలపై సుదీర్ఘంగా చర్చలు జరిగాయి.శేరి సతీష్ రెడ్డి గతంలో నియోజకవర్గంలో చేపట్టిన సేవా కార్యక్రమాలను స్పీకర్ తో పంచుకోగా డా. రఘు నాథ్ బాబు ఆధ్వర్యంలోని ఆదరణ ఫౌండేషన్ చేస్తున్న సేవా కార్యక్రమాల గురించి కూడా సమగ్రంగా వివరించారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ ఈ సందర్భంగా వచ్చిన వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజల కోసం పనిచేసే ప్రతి ప్రయత్నానికి తన పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు.

# లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



రాయికోడ్ ఏప్రిల్ 8 (ప్రజాజ్యోతి)

మండల మార్కెట్ యార్డులో వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ నాయకులు బాధితుల కు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పేద ప్రజల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం పాటుపడుతుందన్నారు. లక్షల ఖర్చు చేసి కార్పొరేట్ వైద్యశాలల్లో చికిత్స చేయించుకోలేని వారికి ఈ పథకం కొండంత అండగా ఉంటుందన్నారు. ప్రజా పాలనలో అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బాలాజీ నర్సింహులు, ఆలయ చైర్మన్ సతీష్ కులకర్ణి, మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు సతీష్ పటేల్, గ్రామ మాజీ సర్పంచ్ కేదార్నాథ్ పటేల్, మాజీ ఏఎంసి చైర్మన్ యేసయ్య, మహంకాళి, వీరు పటేల్, అలీమ్, మొహమ్మద్ రఫీక్, సుభాష్, అనిల్, మోహన్ తదితరులు ఉన్నారు.

## 'ఉపాధి హామీ పనులు కూలీలకు వెంటనే కల్పించాలి' ఎంపీడీవో రమేష్ బాబు




కల్హేర్. 8.ఏప్రిల్. ప్రజాజ్యోతి

సంగారెడ్డి జిల్లాలోని కల్హేర్ మండల కేంద్రంలోని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలకు తప్పనిసరిగా పనులు కల్పించాలని ఎంపీడీవో రమేష్ బాబు ఆదేశించారు. కల్హేర్ మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ సెక్రటరీలు, ఉపాధి హామీ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. మండలంలో జరుగు తున్న పనుల గురించి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీఓ శ్రీనివాస్, ఏపీవో వేణుమాధవ్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిజెపి పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- ముఖ్యఅతిథిగా హాజరైన వడ్డేపల్లి రాజేశ్వరరావు



కూకట్ పల్లి, ఏప్రిల్ 08 (ప్రజా జ్యోతి) :

రాష్ట్ర ఓబిసి మోర్చా నాయకులు పులిగోల్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో అల్లాపూర్ డివిజన్ లో డివిజన్ అధ్యక్షుడు విజయ్ అధ్యక్షతన భారతీయ జనతా పార్టీ 45'వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొనగా వారికి డివిజన్ నాయకులు ఘన స్వాగతం పలికారు. వివేకానంద నగర్ పోలింగ్ బూత్ అధ్యక్షుడు సాయి చంద్ బిజెపి జెండాను ఆవిష్కరించగా డివిజన్ నాయకులు కార్యకర్తలు అందరూ భారత్ మాతాకీ జై ! బిజెపి జిందాబాద్ ! అని జయ జయ నినాదాలు చేశారు. అనంతరం ఆనాడు పార్టీ కోసం అమరులైన నాయకులను, కార్యకర్తలను వారు చేసిన ప్రాణ త్యాగాలను గుర్తు చేసుకుని వారికి నివాళులర్పించారు. పార్టీ కోసం అనుక్షణం కష్టపడే కార్యకర్తలు పార్టీ దృష్టిలో ఉంటారని, వారికి సరైన సమయంలో మంచి సముచిత స్థానం కల్పిస్తారని తొందరపాటు నిర్ణయాలు మంచివి కావని తెలియజేస్తూ, ఉచిత వ్యాక్సిన్, ఐదు సంవత్సరాలు 80 కోట్ల మంది ప్రజలకు ఉచితరేషన్ ఇచ్చిన ఘనత నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వాన్ని దేనని, రాష్ట్ర ప్రజలు భారతీయ జనతా పార్టీని రోజు రోజుకు ఆదరిస్తున్నారని దానికి ఉదాహరణ మొన్న జరిగినటువంటి ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెండు సీట్లను కైవసం చేసుకోవడం అని రాజేశ్వరరావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అల్లాపూర్ డివిజన్ నాయకులు, కార్యకర్తలు, వివేకానంద నగర్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## భాజపా 45ఏండ్ల ప్రస్థానంబిపార్టీ జెండా ఎగురవేసిన మాధవరం కాంతారావు


- ఇద్దరు ఎంపీలతో మొదలైన బీజేపీ నేడు ఒక సునామీ
- ఎవరికి వారు స్వచ్ఛందంగా పనిచేసే కార్యకర్తల పార్టీ
- పార్టీలో ప్రతి ఒక్కరికీ గుర్తింపు ఉంటుంది మాధవరం కాంతారావు



కూకట్ పల్లి, ఏప్రిల్ 08 (ప్రజా జ్యోతి) :

దేశవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ సంబరాలు కొనసాగుతున్నాయని మాధవరం కాంతారావు అన్నారు. మంగళవారం కూకట్ పల్లి అసెంబ్లీ పరిధిలోని బాలాజీ నగర్ 115 డివిజన్ ప్రగతి నగర్ లో డివిజన్ అధ్యక్షుడు వినోద్ గౌడ్ ఆధ్వర్యంలో పోలోంగ్ బూత్ నెంబర్ 182,183,184 నందు నిర్వహించిన భాజపా ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు కాంతారావు, ముసాపేట్ కార్పొరేటర్ మహేందర్ ముఖ్య అతిథిగా హాజరై పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంధకారం అస్తమిస్తుంది, సూర్యుడు ఉదయిస్తాడు, కమలం వికసిస్తుంది, సరిగ్గా 45 ఏళ్ల క్రితం భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం రోజున అటల్ బిహారి వాజ్ పేయి ప్రసంగంలో అన్న మాటలు ఇవి అని, 1980, ఏప్రిల్ 6న శ్యాంప్రసాద్ ముఖర్జీ, దీనదయాల్ ఉపాధ్యాయ, అటల్ బిహారి వాజ్ పేయి, ఎల్కే అద్వాని ఆధ్వర్యంలో బీజేపీ అవతరించిందని,అప్పుడు ఇద్దరు ఎంపీలతో మొదలైన బీజేపీ, ఇప్పుడు ప్రపంచంలోనే అతి పెద్ద రాజకీయ పార్టీగా ఆవిర్భవించిందని అన్నారు, భాజపాలో కుటుంబ, వారసత్వ ఛాయలు ఉండవని, ప్రతి కార్యకర్త ఎలాంటి వ్యక్తిగత ప్రయోజనాలను ఆశించ కుండా దేశం కోసం, ధర్మం కోసం పనిచేసే భారతమాత ముద్దు బిడ్డలని కార్యకర్తలను ఉద్దేశించి అన్నారు. 46వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న శుభ సందర్భంగా పార్టీ కార్యకర్తలు, నాయకులకు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు, బీజేపి సీనియర్ నాయకులు గున్నాల వినోద్, భగవాన్ రెడ్డి సదానంద్, ఓబీసీ అసెంబ్లీ కన్వీనర్ కొనిచర్ల వినోద్, బీజేవైఎం అధ్యక్షుడు శివాచారి, ప్రధాన కార్యదర్శి ఆకుల రాము, వేణుగోపాల్, రాజేందర్ గౌడ్, తిరుపతి రెడ్డి, శ్రీనివాస్ చారి, రేణుక, లక్ష్మీ ,నాగమణి, విజయ్, నర్సింగ్, సీతారాం మరియు బీజేపి నాయకులు, కార్యకర్తలు పార్టీ అభిమానులు, మద్దతుదారులు తదితరులు పాల్గొన్నారు.

## చిలుకూరు బాలాజీ అంగరంగ వైభవంగా బ్రహ్మోత్సవాలు



మొయినాబాద్ ఏప్రిల్ 08 ( ప్రజా జ్యోతి )

తెలంగాణ తిరుపతి వీసా దేవుడుగా పేరొందిన చిలుకూరు బాలాజీ బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగతున్నాయి. బ్రహ్మోత్స వాల్లో రెండో రోజు మంగళవారం ధ్వజారోహణం కార్యక్రమాన్ని వేద పండితులు, అర్చకలు శాస్త్రోప్తంగా నిర్వహించారు. గరుత్మంతునికి, ధ్వజస్తంబానికి అభిషేకం నిర్వహించి తిరుమల కిరణ్ చారి. పరావస్తు రమాచారి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశాడు. గరుత్మంతుని పటాన్ని పల్లకిలో ప్రతిష్టించి ఆలయ ప్రాంగణంలో ఊరేగించారు. అనంతరం వేద పండితుల మంత్రోశ్చరణల మధ్య ధ్వజస్తంభానికి ఆవిష్కరించారు. నవకలశ స్నాపకం, గరుత్మంతుని ప్రతిష్ట కార్యక్రమాలు చేపట్టారు. గరుడ పటానికి నాలుగు దిక్కుల గరుత్మంతుని రూపాలు ప్రతిష్టించి నైవేధ్యాన్ని సమర్పించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిని భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ మేనేజింగ్ కమిటీ కన్వీనర్ గోపాల కృష్ణస్వామి, ఆర్చకులు రంగరాజన్,నరసింహన్, మురళీ,కిట్టు, కృష్ణమూర్తి, కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాస్తూర్బా పారశాల ఉపాధ్యాయురాలి పై చర్యలు తీసుకుంటాం



- జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్



నాగర్ కర్నూల్, ఏప్రిల్ 8 ప్రజా జ్యోతి

నాగనూల్ కాస్తూర్బా పారశాలలో జరిగిన సంఘటన పై నివేదిక ఆధారంగా సంఘటనకు కారకురాలైన ఉపాధ్యాయు రాలుకు షోకాస్ నోటీస్ జారీ చేయడం జరిగిందని డీఈవో రమేష్ కుమార్ తెలిపారు. పారశాలలో యామిని అనే 9వ తరగతి విద్యార్థిని స్టడీ అవర్స్ కు లేటుగా వచ్చిందని మూడు గంటల పాటు నిలబెట్టిన ఇంగ్లీష్ టీచర్ కళ్యాణి మంచి నీళు కూడా తాగనీయకుండా,బాత్రూం కూడా వెళ్ళనీయ కుండా పనిష్మెంట్ ఇచ్చిందని విద్యార్థిని యామిని మనస్థాపానికి గురై చేయి కోసుకున్న ఘటనపై నాగర్ కర్నూల్ కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం (కేజీబీవీ) లో మంగళవారం జిల్లా బాలిక అభివృద్ధి అధికారిని శోభారాణితో కలిసి డీఈఓ రమేష్ కుమార్ ఘటన పై పారశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థుల తో విచారణ జరిపారు. విద్యార్థినులను కలిసి ఉపాధ్యా యురాలి తీరు విద్యార్థులతో ప్రదర్శిస్తున్న తీరుపై సమగ్ర విచారణ నివేదికను జిల్లా కలెక్టర్ల్ కు సమర్పించడం జరిగిం దని సంఘటనకు కారకురాలైన ఆంగ్ల టీచర్ కళ్యాణికి షోకాజ్ నోటీస్ జారీ చేయడం జరిగిందని, ఉపాధ్యా యురాలి వివరణ తదనం తరం పూర్తిస్థాయిలో క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని డిఇఓ ఏ.రమేష్ కుమార్ తెలిపారు.